ఐక్యఉపాధ్యాయ

సంపుటి 6 ★ సంచిక 11 ★ నవంబరం 1980



"ఓహోహో.... ఎవరు వారు ? ఎవరు వారు ?
పిల్లలా ? మల్లెలా ? మురిపెపు ముద్దమందారాలా ?"
కాదు.... కాదు....
ఆకటి చీకటిలో _ ఆరిపోతున్న దీపాలు !
చాకిరితో నలిగి నశించే _ మూగజీవాలు !

రూ. 1

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

సంపాదక లేఖలు

కృష్ణాజిల్లా పరిషత్తులో క్లారిఫికేషన పేరంతో పే ఫిక్షేషన్‌గాని దుస్థితి

ప్రభుత్వం డి ఎ. మెర్జర్ చేసిన పే ఫిక్షేషన్ ప్రకటించి 15 నెలలు దాటింది. దాదాపు అన్ని ఆఫీసుల్లో ఫిక్షేషన్లు పూర్తయి ఎరియర్లు తీసుకోవటంకూడా జరిగింది. కాని కృష్ణాజిల్లా పరిషత్తువారు మాత్రం పంచాయితీరాజ్‌నుంచి జి.ఓ. రాలేదని ఎట్టకేలకు ఫిక్షేషన్ ఫారాలు తీసుకొని జులై చివరిలో కొంతమందికి ఫిక్షేషన్లు పూర్తి చేశారు.

కాని యం.ఏ., యం యస్‌సి. పోస్టుగ్యాడ్యుయేట్లకు మరియు గ్రేడ్ I, అర్హతగల గ్రేడ్ II పండితులకు, అంతకుముందేయిచ్చిన అదనపు అర్హతల అదనపు ఇంక్రిమెంట్లు పేలో కలపాలా? వేరే వుంచాలా? అనే అనుమానంవచ్చి సదరు టీచర్ల పే ఫిక్షేషన్ ఆపేశారు. క్లారిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. అలా మిగిలిపోయినవారు దాదాపు 260 మందిఉన్నారు చాలా పరిషత్తుల్లో యీ జిల్లాకుచెందిన మొవ్వ, ఉయ్యూరు సమితుల్లో అలాంటివారికి పే ఫిక్షేషన్లు పూర్తయినయ్ కాని జడ్. పి. వారికి మాత్రం ఆ అనుమానం ఇంతవరకు తీరలేదు.

ఫిక్షేషన్లపై వివరణఇస్తూ "లెటరు నెం. 454/పి.ఆర్.సి. V/71-2 తేదీ 4-2-80 లో శ్రీ బి. పి. ఆర్. విఠల్ (ప్రిన్సిపల్ శక్రటరీ, గవర్నమెంట్ ఫైనాన్స్ మరియు ప్లానింగు) గారు, శ్రీ యం. జె. మాణిక్యారావు (యం.యల్.సి.) గారికి లెటర్ రూపంలో పై విషయం అతిస్పష్టంగా వివరించటం జరిగింది. ఎడిషనల్ ఇంక్రిమెంట్లు బేసిక్ పేలో భాగమని కలిపి ఫిక్స్‌చేయాలని దానిలో స్పష్టంగాఉన్నది. (1980 ఏప్రిల్ "ఐక్యఉపాధ్యాయ" పత్రిక) లోకమంతా తెలిసిన యీ విషయం మరి జడ్.పి. వారికి ఎందుకు తెలియలేదో!

ఇప్పటికైనా తాత్సారం వహించక ప్రభుత్వం జారీచేసిన వివిధ క్లారిఫికేషన్ల ఆధారంగా వెంటనే సదరు టీచర్ల పే ఫిక్షేషన్లు చేయగోరుతున్నాను.

— కె. రామయ్య, విడుమోలు, కృష్ణాజిల్లా.

హైయర్‌గ్రేడ్ ఉపాధ్యాయులకు T. S. L. C. పరీక్షలలో మరొక అవకాశం కల్పించాలి

హైయర్‌గ్రేడ్ ఉపాధ్యాయునికి సెలక్షన్‌గ్రేడ్ సౌకర్యముగాని, ప్రమోషన్‌గాని ఏదీలేక అలాగే రిటైర్ అవుతున్నాడు. ఆ దీనస్థితికితోడు 1979 నవంబరు నెలలో జరిగిన టి.యస్.యల్ సి పరీక్షలలో దాదాపు 800 మంది కృతార్థులు కాలేకపోయారు. సిలబస్‌కుచెందిన వివిధ పుస్తకాలు లభించకపోవటం దానికి ప్రధాన కారణం. కాన వారికి 1980 నవంబరులో జరుగు పరీక్షలలో మరొక అవకాశం కల్పింపగోరుచున్నాను.

— యం. మురళీధరరావు,
ప్రధాన కార్యదర్శి, భీమిలి సమితిశాఖ.

నెల్లూరుజిల్లాలో అక్రమం బదిలీలు

ప్రభుత్వం ఆగస్టు 15 తర్వాత ఉపాధ్యాయుల్ని బదిలీచేయరాదని స్పష్టంగా ఉత్తర్వులిచ్చినా, నెల్లూరుజిల్లా కలెక్టరుగారు అక్టోబరు 4వ తేదీవరకు కూడా జడ్. పి. టీచర్లను బదిలీచేస్తూ ఆర్డర్లు జారీచేస్తున్నారు. ఇది నియమ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టంచేస్తూ ఆగస్టు 15 తర్వాత జరిగిన బదిలీలన్నిటినీ రద్దుచేయాలని కోరుతున్నాను.

— టి. కొండాచారి, అధ్యక్షులు
నెల్లూరుజిల్లా యు.టి.యఫ్. శాఖ

పెన్షనర్ల విజ్ఞప్తి

ప్రభుత్వ పెన్షనర్లకున్న అన్ని సౌకర్యాలు ప్రభుత్వేతర ఉపాధ్యాయ పెన్షనర్లకుకూడ విస్తరింపజేయుటకు 18-3-78వ తేదీ శాసనసభలో హామీనిచ్చారు. కాని 1973 పూర్వం రిటైరైనటీచర్లకు కనీసపెన్షన్ రు. 100 లు మంజూరు చేయటంతప్ప ప్రభుత్వ పెన్షనర్లకున్న కమ్యూటేషన్ సౌకర్యం, ఫామిలీపెన్షన్ స్కీము మొదలగు సౌకర్యాలు ఇంతవరకు కల్పించలేదు పెరిగే ధరవరుల్లో చాలీచాలని పెన్షన్‌లో దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న వృద్ధపెన్షనర్లకు పై సౌకర్యాలైనా కనీసం కల్పించాలని కోరుతున్నాం.

— యన్. వెంకయ్యపంతులు, అధ్యక్షుడు
డి. సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు
పెద్దాపురం తాలూకా పెన్షనర్ల సంఘం

బాలసేవికా టీచర్ల పెండింగుసమస్య — తక్షణకర్తవ్యం

"బాలసేవికా శిక్షణ" పొందినవారిని విద్యాశాఖ జి. వో. నెం. 1413 తేది 3-6-1966 ననుసరించి ఎలిమెంటరీ పాఠశాలలలో సెకండరీగ్రేడు పోస్టులలో బహుకాలముగా వందల సంఖ్యలో నియమింపబడి పనిచేయుచున్నారు. వీరిలో కొందరు డి.యస్.సి. మరియు సర్వీసు క్రమబద్ధము చేయబడినవారు కలరు.

10 సం॥ సర్వీసు తరువాత పంచాయతీరాజ్ శాఖవారు మెమో నెం 3755 V-76_2 తేది 1-9-76లో "బాలసేవికా శిక్షణ" పొందినవారు సెకండరీ గ్రేడులో పనిచేయుటకు అనర్హులని అవివేకమైన వుత్తరువులచే వందల సంఖ్యలో పనిచేయుచున్న వీరికి ఉద్యోగభద్రతలేక పలుబాధలకు గురియైన తరుణములో ఉపాధ్యాయ ప్రతినిధులదృష్టికి, ఉపాధ్యాయ సంఘములదృష్టికి కొనిరాగా ప్రభుత్వముచే "స్టే" యిప్పించినారు. కాని సమస్య పూర్తి పరిష్కారము జరుగలేదు.

తరువాత వీరి సమస్య పరిష్కరింపవలసినదిగా ఉపాధ్యాయ ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వదృష్టికి పలుసార్లు తెచ్చుట - అందుకు సమాధానముగా ప్రభుత్వమువారు పెండింగ్ డిసిషన్; పెండింగ్ డెసిషన్ అను సమాధానములతో సంవత్సరాలు జరుపుచున్నారేకాని కనుచూపుమేరలో పరిష్కారమార్గము కనబడుటలేదు.

ఇటీవల విద్యాశాఖవారు మెమో నెం. 5127_77-7 తేది 9_5-80 మరియు తేది 4-6-80 లలో యిచ్చిన వుత్తరువులలో వీరు 1980-81 విద్యా సంవత్సరములోగా క్వాలిఫైడ్ కావలెనని తెలిపిరి కాని ఆ వుత్తరువులలో వీరు ఏవిధముగా క్వాలిఫైడ్ కావలెనో మార్గము తెలుపనందున ఏమిచేయుటకు తెలియక బాధ

(మిగతా టైటిల్ 3 వ పేజీలో)

1 IUvo1A167

IKYA UPADHYAVA

Life Subscription 130-00
Yearly 12-00
Single Copy 1-00

Ikya Upadhyaya
Palapartivari Street,
Vijayawada-2
520002

ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం :
మైనేని వెంకటరత్నం
[ప్రధాన సంపాదకుడు]
దాచూరి రామిరెడ్డి
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 6 నవంబరు 1980 సంచిక 11

బాలల దినం!

మళ్ళీ ఓ దినం.... బాలల పండుగ దినం !

నవంబరు 14, నెహ్రూ పుట్టిన రోజును బాలల పండుగగా ప్రభుత్వం ప్రకటించింది. వారి సంక్షేమానికి కృషిచేస్తూ, వారి భవిష్యత్తును బంగారు బాటగా తీర్చి దిద్దాలని ఆ రోజు చెప్పిన పసిడి పలుకులు !

సంక్షేమం.... ! భవిష్యత్తు !

ముప్పది మూడేళ్ళ స్వతంత్ర భారతంలో అదంతా నీటి మూట అయింది. దరిద్రంతో .... దుఃఖంతో .... అవిద్యతో.... అజ్ఞానంతో అనారోగ్యంతో నేటికీ అణగారి పోతున్న పసి వాళ్ళు లక్షలాది మంది ఉన్నారు.

దరిద్రరేఖకు దిగువనంచున జీవించేవారు 50 శాతం ఉన్న దేశంలో, రోజుకు తలకు 70 పైసలతో కాలం గడుపుతున్న వారిలో కూడులేక గూడులేక పేవ్‌మెంట్లపై మురికికాల్వల ప్రక్కన, నిరాధారంగా జీవించే కుటుంబాలలో పిల్లల సంక్షేమం ఊహించేదెలా ? వారిభవిష్యత్తు బాగుపడేదెలా ?

5-14సంవత్సరాలవయసుపిల్లలు లక్షలాదిమందిపాఠశాలలకు వెళ్ళవలసిందిపోయి గొడ్లకాపరులుగా, యంత్రభూతాల కోరలలోనే పనివాళ్ళుగా, బీడీలు రొట్టెలు పరిశ్రమల్లో జీవించేవారుగా, హోటళ్ళలో అంట్లుతోమేవాళ్ళుగా, బరువులుమోసే వాళ్ళుగా, బిచ్చమెత్తేవారుగా, అడుగడుగునా కనిపిస్తూ ఇప్పటికీ నికృష్టజీవితం గడుపుతున్నారు. బక్కచిక్కిన దేహాలతో కుక్కలతోపాటు ఎంగిలాకులపై కలబడుతున్నారు. లేబరుఆక్టు, వారిపనినినిషేధిస్తున్నా... పొట్టకోసం తిప్పలుపడక తప్పటంలేదు.

ఇక చదువు విషయం తీసుకొంటే .... ఉచిత విద్య అంటూ ఫీజులు లేకుండా చేశామని చెప్పినా....తిండి, బట్ట, పుస్తకాలు లేనిదే అది నిష్ఫలమే అవుతుంది. 6 వ పంచవర్ష ప్రణాళిక అంచనా ప్రకారం బడి వయస్సు పిల్లల సంఖ్య 2362 మిలియన్లు. అందులో 80 మిలియన్లు 4, 5 సంవత్సరాల వయసు లోపువారే. ఈ పిల్లల్లో 80 శాతం పిల్లలకు పౌష్ఠికాహారలోపం వలన శారీరకమానసికశక్తుల పెరుగుదలకు అఘాతం కల్గుతున్నది. శారీరక వ్యాధులు ముసిరి ముప్పుతిప్పలు పెడుతున్నాయి. దానిని నివారించే దానికి పౌష్ఠికాహార పథకం ప్రవేశపెట్టామని మాటల్లో చెప్పినా....ఆచరణలో ఆ కొద్దిపాటి స్కీము కూడా నత్తనడక నడుస్తోంది.

సంపాదకీయం

మనరాష్ట్రంలో హరిజనులలో అక్షరాస్యత 9 శాతం, గిరిజనులలో....ఇతర సంచార జాతులలో 3 శాతం లోపే. అయినా 8 లక్షల మంది హరిజన విద్యార్థులలో లక్ష నలభై వేల మందికి పుస్తకాలు సరఫరా చేశామంటున్నారు. 60 వేల మందికి స్కాలర్ షిప్పు లిచ్చామంటున్నారు. మరికొంత మందికి హాస్టల్ సౌకర్యాలు కల్పించామంటున్నారు. వారికైనా ఆ పుస్తకాలందుతున్నాయా! స్కాలర్ షిప్పులు సక్రమంగా చేరుతున్నాయా? కనీససౌకర్యాలైనా హాస్టళ్ళలో ఉంటున్నాయా? అడుగడుగునా కుంభకోణాలే గదా! దోపిడీయేగదా! మరి వారి సంక్షేమానికే పాటు పడుతున్నామన్న ప్రభుత్వ బాకాలలో వాస్తవాలు దీనితో బట్ట బయలు కాగలవు.

స్వతంత్రం వచ్చిన పదేళ్ళలోనిరక్షరాస్యత నిర్మూలిస్తామన్న ప్రభుత్వం ఆచరణలో నానాటికీ విద్యారంగానికి పెట్టుబడులుతగ్గిస్తూ ప్రయోగాలతో కాలక్షేపంచేస్తూ మరింత అంధకారంలోకి నెట్టుతున్నది. ఫలితంగా ముప్పదిమూడేళ్ళ స్వతంత్రం తర్వాతకూడా అక్షరాస్యత దేశంలో 29.45 శాతం ఉంటే, మన రాష్ట్రంలో అది 24.5 శాతంగా అధమస్థితిలో ఉన్నది.

అక్షరాస్యులైన జనం లేకుండా, నైపుణ్యంగల జాతి రూపొందజాలదు. ఉత్పత్తి పెరగదు. దారిద్ర్యం నిర్మూలింపబడదు. సరియైన విద్య, సరియైన సాంఘికవ్యవస్థ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి.

కాన ప్రభుత్వం వాస్తవాలు గమనించి, వక్ర మార్గాలు విసర్జించి, బాలల భవిష్యత్తు బంగారుబాటగా తీర్చిదిద్దేదానికి బడియీడు గల వారందరికీ పాఠశాలల్లో ప్రవేశం కల్పించేదానికి, తిండి, బట్ట సౌకర్యం కల్పించేదానికి, ఖేర్ కమిటీ చెప్పిన ప్రకారం నిధులు ఎక్కువగా కేటాయించేదానికి ఇప్పటికయినా కృషి చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం.

లేనిచో భవిష్యత్ తరాన్ని నాశనం చేసినందుకు, భారతజాతినే వంచించినందుకు ప్రభుత్వం బాధ్యత వహింపవలసి వస్తుందని హెచ్చరిస్తున్నాం.



ఎటు చూస్తే అటు గాయం — తనువంతా రక్తమయం!

ఓ ప్రక్క సెప్టెంబరు 5న గురుపూజ. వారికి నెలల తరబడి జీతాలుండవు. మరో ప్రక్క ఆ ఉపాధ్యాయుడే చైతన్యవంతుడై హక్కుల కోసం పోరాటం ప్రారంభిస్తే కలిగే ఫలితం ఎంత దారుణంగా ఉంటుందో నర్సంపేటలో యు.టి.యఫ్. నాయకుడు శ్రీ యం. సుందరయ్యగారి ప్రస్తుత పరిస్థితి చూస్తే తెలుస్తుంది.

శ్రీ సుందరయ్య వర్ధమాన రచయిత. ఆయన రచనలు మన పత్రికలో చాలా ప్రచురింపబడినవి. ఆయన వరంగల్ జిల్లా నర్సంపేట సమితి శాఖ ప్రధానకార్యదర్శి. జిల్లా కార్యవర్గ సభ్యుడు. జిల్లా ఉపాధ్యాయ వర్గంలో మంచి గౌరవం ఉంది. ఏ కార్యక్రమం ఇచ్చినా చురుగ్గా పాల్గొనే ముఖ్య కార్యకర్త. ఆయన ఆగస్టు 11న సమితి సమన్వయ సమావేశానికి హాజరై తిరిగి వస్తుండగా నర్సంపేట బస్టాండులో ఎందరో చూస్తూ ఉండగా గూండాలు ఆయనపై దాడిచేసి అమానుష హింసాకాండ జరిపేరు. హరిజనోద్ధరణకు కంకణం కట్టుకున్నానన్న ప్రభుత్వం, హరిజనుడైన సుందరయ్యగారిని ఆదుకోలేక పోవడం అమానుషం. ఇప్పటికీ దోషులను అరెస్టు చేయకపోవడం దారుణం.

ఫలితం ఏమిటంటే....

— ఆయన తల పగిలింది. పెద్ద ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. ఇప్పటికీ చదవటానికి వీలుగావటం లేదు.

— పైపళ్ళు మూడు తీసివేయాల్సివచ్చింది.

— కుడిచేయి రెండు ముక్కలైంది. చూపుడువేలు ఎముక విరిగిపోయి పనిచేయటం లేదు.

— ఎడమ చేయి నాలుగు ముక్కలుగా విరిగి చలనం కోల్పోయింది.

— వీపుపైపడిన ఆరు కత్తిపోట్లలో ఒకటి వెన్నుపూసకు దిగి చిన్నమెదడు దెబ్బతిన్నది.

— కుడిప్రక్క రెండు ప్రక్కటెముకలు విరిగాయని, కదిలి నప్పుడల్లా తీవ్రబాధ కలుగుతూఉంటుందని డాక్టర్లు చెప్పారు.

— కుడికాలు మోకాలి క్రింద తీవ్రగాయమై నడవటానికి వీలుగావటంలేదు.

— మొత్తం శరీరంమీద చిన్నవీ పెద్దవీ కలిపి 85గాయాలు. వీటిలో ప్రాణాపాయకరమైనవి 16.

— మూడు సంవత్సరాలదాకా బస్సులోగాని, సైకిల్ పైగాని వెళ్ళరాదని డాక్టర్ల హెచ్చరిక.

ఇదీ స్థూలంగా శ్రీ యం. సుందరయ్యగారి విషమపరిస్థితి.

దారుణమేమిటంటే పబ్లిగ్గా హత్యాప్రయత్నం జరిగినా... దోషుల్నిపట్టుకోవటంగాని, శిక్షించటంగాని యింతవరకూ జరుగలేదు.

కేంద్రప్రభుత్వ సిబ్బందికి గ్రూపు ఇన్సూరెన్సు స్కీము

కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి గ్రూపు ఇన్సూరెన్సు స్కీము అమలు జరుపుటకు ఉత్తర్వు నవంబరు 1న ప్రభుత్వం విడుదల చేయుటకు నిర్ణయించింది. అయితే యీ స్కీము 1982 జనవరి నుండి అమలులోనికి వస్తుంది.

ఈ ఏడాది నవంబరు 1 తర్వాత సర్వీసులో చేరే వారందరికి యిది నిర్బంధంగా వర్తించుతుంది. అంతకుముందున్న వారు వారి అభీష్టాన్ని బట్టి చేరవచ్చు.

ఎ గ్రూపు ఉద్యోగులు రు. 80, బి గ్రూపు రు. 40, సి గ్రూపు రు. 20, డి గ్రూపు రు. 10 ప్రతినెల వారిజీతములనుండి చెల్లించాలి. ఇందులో కొంతమొత్తం యిన్సూరెన్సు ఫండుకు జమ కడతారు. వారికి రిస్కు భీమామొత్తంగా రు. 80,000, రు 40,000, రు. 20,000, రు. 10,000 లభిస్తాయి. ఉద్యోగి 35 సంవత్సరాలు సర్వీసు చేసి రిటయిరు అయితే వారికి వరుసగా రు. 1,87,880; రు. 93,840; రు. 46,920; రు. 23,460 చెల్లిస్తారు.

ఫెప్టో కార్యక్రమాలు

విజయవాడలో ఫెప్టో, ఫ్యాప్టో కార్యవర్గ సమావేశాలు నవంబరు 2న జరిగాయి. పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయుటకు యీ క్రింది నిర్ణయాలు తీసుకున్నాయి.

కార్యక్రమంలో మరికొన్ని సమస్యలు

(1) ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అగ్రిమెంటుతో సంబంధం లేకుండా నేరుగా జీతాలు యివ్వాలి.

(2) కాలేజీ అధ్యాపకులకు 320 పాయింట్లపై డి.ఎ. మెర్జ్ చేయాలి.

(3) 1-2-80న ప్రభుత్వానికి, ఫెప్టో నాయకత్వానికి కుదిరిన ఒప్పందం ప్రకారం రెబెలో కమిటీకి అప్పగించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

(4) కాలేజీ అధ్యాపకుల సంఘాలకు, ప్రభుత్వానికి 1979, 1980లో జరిగిన అగ్రిమెంట్లు వెంటనే అమలుజరపాలి.

పైసమస్యల సాధనకు ఈ క్రింది కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికి మొదటి దశలో ఉపాధ్యాయ దినోత్సవ బహిష్కరణ, కార్డు కేంపెయిన్, ధర్నా చేశాం. 2వ దశ కార్యక్రమంలో వారం రోజుల పాటు నిరాహారదీక్ష సాగించుట జరిగింది.

3 వ దశ కార్యక్రమంపై పిలుపు

1. 17 నవంబరు నుండి 27 నవంబరు వరకు ప్రచార కార్యక్రమం. రెండు జిల్లాలు ఒక జోనుగా విభజించి ఫెప్టో నాయకత్వం పర్యటించాలి. సాహిత్యం ప్రచురించాలి.

2. నిరసనవారం : డిశంబరు మొదటివారం పాఠశాలలు, కళాశాలలలో ఉపాధ్యాయులు నల్ల బాడ్జీలతో పనిచేయాలి, కార్యకర్తలు హైద్రాబాదులో పికెటింగులు చేయాలి (తేదీలు తర్వాత తెలుపబడును.) 5 రోజులు ఆ కార్యక్రమం ఉంటుంది.

3. అప్పటికి ప్రభుత్వం కదలి కోర్కెలు నెరవేర్చకపోతే 4 వ దశ కార్యక్రమంగా సమ్మెకి పిలుపుయివ్వాలని నిర్ణయించింది.



సీరియల్

నల్ల చేపపిల్ల

— సమద్ బెహ్ రంఘీ

(సమద్ సుప్రసిద్ధ ఇరానీ విప్లవ రచయిత. పిల్లల్లో శాస్త్రీయ ఆలోచనా పద్ధతిని రగుల్కొలిపిన ఆదర్శోపాధ్యాయుడు. షా నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణార్పించిన ధీరుడు. రహస్య పోలీసులు ఈయన్ని నదిలో ముంచి చంపివేశారు. ఈయన రచించిన 'లిటిల్ బ్లాక్ ఫిష్' అన్న కథ అత్యుత్తమ రచనగా భావింపబడుతున్నది. దాని తెలుగు అనువాదాన్ని బాలల ఉత్సవ సందర్భంగా సీరియల్‌గా అందిస్తున్నాం —సం.)

అది ఒకానొక చల్లనిరాత్రి. ఆ రాత్రివేళలో బాగా వయస్సు మళ్ళిన చేప ఒకటి సముద్రము అట్టడుగున తన పన్నెండువేల సంతానాన్ని - కొడుకులను, కూతుళ్ళను, మనుమలను అందరిని ఒకచోట చేర్చి ఈ కథ చెప్పడం ప్రారంభించింది.

అనగనగా ఒక నల్ల చేప పిల్ల. ఆ చేప పిల్ల తన తల్లితో ఒక చిన్న సెలయేటిలో ఉంటూ ఉండేది. ఆ సెలయేరు ఎత్తయిన కొండల మధ్య రాళ్ళలో ప్రవహిస్తూ క్రిందనున్న ఒక పెద్ద లోయలోకి పరుగిడుతూ ఉండేది.

ఆ నల్ల చేప పిల్ల, దాని తల్లీ రెండూ ఒక నల్లనిబండ వెనుక దట్టంగా ఉన్న నాచు క్రింద నివాసం ఏర్పరచుకొని ఉండేవి. దినమంతా ఆ చేప పిల్ల దాని తల్లీ ఈగట్టు నుండి ఆ గట్టు వరకు విహరిస్తూ ఉండేవి. ఒక్కొక్కప్పుడు తల్లీ బిడ్డలు ఒక దానిని మరొకటి వెంటాడుతూ ఉండేవి మరొక్కప్పుడు చేపల గుంపులను తినకొని పోయేవి. ఇట్లా 'సుర్నపురు అవి తరచుగా తప్పిపోతూ ఉండేవి కాని చివరకు ఎట్లాగో మళ్ళీ కలుసుకొనేవి.

ఒక రోజు ఆ చేప పిల్ల గాఢమైన ఆలోచనలో పడి, మాటా మంచీ మానుకొంది. ఆనాడు యేటిలో విహరించాలన్న ఆసక్తిగాని, తల్లితో షికార్లుకొట్టాలన్న ఉబలాటంగాని దానికి లేకుండా పోయింది. అయినా తల్లి వెనుక అతిభారంగా ఈదుకొంటూ పోయింది తల్లి తన బిడ్డ జబ్బు పడిందేమో అనుకొంది అయినా ఈ జబ్బు ఎన్ని రోజులుంటుందిలే తొందరగా నయమవదా, అని అనుకొంది. కాని తన బిడ్డ జబ్బుకు ప్రత్యేక కారణాలున్నాయన్న ఆలోచన ఆ వెర్రి తల్లికి తట్టలేదు.

మరుసటి రోజు సూర్యుడు ఉదయించకముందే ఆ చేప పిల్ల నిద్రమేల్కొని తల్లిని తట్టి లేపి, "అమ్మా నీతో కొంతమాట్లాడాలే" అన్నది.

'అమ్మాయి! ఇంతకన్న మంచి సమయము నీకు వేరే దొరకలేదా, మనం తరువాత మాట్లాడుకొందాం, బయలుదేరు, మన విహారానికి (వేటకు) సమయమైంది' అంది తల్లి చేప.

'లేదమ్మా. నీతో నేనింకా విహారానికి రాలేను. నేను ఇల్లు విడిచి పోతున్నా' అని చేప పిల్ల తల్లితో చెప్పింది.

నిద్రమత్తువదలని తల్లి "ఇంత ప్రొద్దున ఎక్కడికే వెళ్ళేది?" అని గట్టిగా అరచింది.

'ఈ సెలయేరు ఎక్కడ అంతమవుతుందో చూడాలనుకొంటున్నాను. నీకు తెలుసా అమ్మా! నేను చాలా రోజులనుండి ఈ విషయాన్నే ఆలోచిస్తున్నాను. కాని ఇప్పటికి నేను దాన్ని తెలుసుకోలేక పోయాను. గడచిన రాత్రినుండి నా కళ్ళు మూతపడలేదు. నేను ఒకటే ఆలోచనలో ఉండి పోయాను. ఇప్పుడిప్పుడే ఓ నిర్ణయానికి వచ్చాను. నేను స్వయంగా ఈ సెలయేరు అంతాన్ని చూడాలి. అలాగే దాని పొడుగునా ఉన్న విశేషాలను కూడా చూస్తాను' అంది చేపపిల్ల. అప్పుడా తల్లిచేప తన బిడ్డను తేరిపార చూసి నవ్వి ఇలా అంది.

చూడమ్మా! నీ వయసులో ఉండగా నేను కూడా నీ మాదిరిగానే ఆలోచిస్తుండేదాన్ని. కాని ఈ సెలయేటికి ఆదీ, అంతూ అన్నవి ఉండవు. సెలయేరు నిరంతరం గలగలా కదలిపోతూనే ఉంటుంది. కాని ఎప్పటికి తన గమ్యాన్ని చేరుకోదు.

"కాని అమ్మా" అంటున్న చేప వినయంగా తల్లిని అడిగింది. ప్రతిదానికి అంతం ఉంటుందన్న సత్యం నీకు తెలియదా! రేయింబవళ్ళకు అంతం ఉంటుంది. అట్లాగే వారాలు, నెలలు, సంవత్సరాలు.........!

చేపపిల్ల మాటలకు తల్లిచేప మధ్యలోనే అడ్డుతగిలి-సరిసరి, ఇటువంటి మూర్ఖపు ఆలోచనలు కట్టిపెట్టు. లే, బయలుదేరు. ఈ సమయం ఆనందంగా గడపడానికే కాని వృధాప్రలాపనకు కాదు: అని గట్టిగా మందలించింది.

అదికాదమ్మా! ఈ విహారాలతో నేను విసిగిపోయాను. నాకెక్కడికైనా పోవాలనివుంది. బయటి ప్రపంచంలో ఏం జరుగుతున్నదో చూడాలనివుంది. నాకీ విషయాలు ఎవరో నేర్పించారని నీవు అనుకుంటున్నావేమో, అవేమీ కాదు. చాలా రోజులనుండి నేనే వాటిగురించి ఆలోచిస్తున్నా. అమ్మా! నేను చాలా విషయాలు అక్కడక్కడ తెలుసుకొన్నాను. ముచ్చటొకటి చెబుతాను విను. చాలాచేపలు తమకు ముసలితనం ముంచుకురాగానే అయ్యో! మా జీవితమంతా వృధాగా గడచిపోయిందే' అని బాధపడటం ఎన్నోసార్లు చూశాను. విసుగుతో, అసంతృప్తితో ప్రతిదానికి తిట్టుకోవడం చూశాను. జీవితమంటే ఈ కొద్ది స్థలంలో ముసలితనం వచ్చేంతవరకు ఇటునుండి అటు, అటునుండి ఇటు ఈదుతూ ఉండడమేనా, లేక ఈ విశాల ప్రపంచములో జీవించటానికి మరో మార్గం ఏదైనా ఉందా అని తెలుసుకోవాలనుకొంటున్నాను!

చేపపిల్ల తన మాటను ముగించగానే తల్లిచేప అందుకొంది! చూడు అమ్మాయి నీకు ఇతరులతో మతి స్థిమితం తప్పినట్టుంది. అందుకే పిచ్చిగా వాగుతున్నావు ప్రపంచం! ప్రపంచం! ప్రపంచం! ఏమిటే ప్రపంచం? మనమున్న చోటే ప్రపంచం. మనం అనుభవిస్తున్నదే జీవితం.

తల్లీ కూతుళ్ళు ఇలా మాట్లాడుతుండగానే వారి ఇంటిముందు విహరిస్తున్న పొరుగింటి చేప నల్ల చేప పిల్ల తల్లిని కేకేసి, ఏమమ్మా బిడ్డతో ఏదో గట్టిగా వాదిస్తున్నావు. చూడబోతే ఈ రోజు మీరు విహారానికి బయలుదేరేటట్లు కనిపించటం లేదు,

పొరుగింటి చేప మాట చెవిని పడగానే తల్లి చేప ఇంట్లో నుంచి బయటకు వచ్చి,

"ఏం చెప్పనమ్మా, రోజులు మారాయి. గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్లు ఈ కాలపు పిల్లలు తల్లులకే పాఠాలు చెపుతున్నారు" అంది.

'అదేటమ్మా!' అని ప్రశ్నించింది పొరుగింటి చేప కుతూహలం కొద్దీ. 'ఈ కుర్రవెధవను చూడమ్మా! ఇది ఏమి చేయాలనుకొంటున్నదో, కొంచెం వినుః ఈ ప్రపంచంలో ఏమి జరుగుతున్నదో ఈ ముక్కుపచ్చలారని కుర్రకుంక చూస్తుందట! ఎంత అర్థంలేని మాటలు' తల్లి చేప తన బాధ వెళ్ళబోస్తూ అంది.

'ఏమమ్మాయి, నీవేమో మహాజ్ఞానివి, తత్త్వవేత్తవు అయినావటగా, ఎప్పటి నుంచి? మాకు చెప్పకూడదనుకున్నావేమిటి' - పొరుగింటి చేప పిల్ల చేప పిల్లను అడిగింది.

చేప పిల్ల పొరుగింటి చేపతో ఇలా అంది, 'చూడు పిన్నీ, తత్త్వవేత్త అంటే ఎవరో నాకు తెలియదు. మీరు ఎవరిని 'జ్ఞాని' అని పిలుస్తారో నాకు అంతకంటే తెలియదు. నాకు తెలిసిన విషయం ఒక్కటే, అదేమిటంటే నిరర్థకమైన ఈ విహారాలు చేసి చేసి నేను బాగా అలసిపోయాను. జీవితాన్ని ఇంకా ఇలాగే కొనసాగించాలన్న కోరిక నాకు లేదు. గుడ్డిగా జీవితాన్ని గడుపుతూ ఏదో ఒక రోజు కన్నులు విప్పిచూసి అయ్యో! జీవితంలో ఏమీ తెలుసుకోలేకపోయానే, జీవితంలో అడుగు పెట్టిననాడు నేర్చుకొన్న దానికన్న పిసరంత ఎక్కువేమీ నేర్చుకోలేకపోయానే' అని బాధపడదల్చుకోలేదు!

'ఇవేం మాటలమ్మా?' పొరుగింటి చేప తల్లి చేపతో ఆశ్చర్యంగా అంది.

తల్లి చేప మెల్లగా ఏడుస్తూ అంది, నాకున్న ఒక్కగానొక్క పాప ఇట్లా మారిపోతుందని నేనెప్పుడూ అనుకోలేదమ్మా. ఏ కిరాతకుడు నా ముద్దుబిడ్డ మనస్సును విషపూరితం చేశాడో!

'అమ్మా! ఎవ్వరూ నా బుద్ధిని పాడుచేయలేదు. చూడటానికి నాకు కళ్ళున్నాయి. అర్థం చేసుకోవడానికి మెదడుంది' చేప పిల్ల ఉద్రేకంగా అంది.

పొరుగింటి చేప వెంటనే అందుకొంది. 'అక్కా, నీకు జ్ఞాపకముందా, అదే ఆ అష్టవంకరల ముసలి నత్త'.

అవునవును, ఇప్పుడు జ్ఞాపకమొచ్చిందిలే, ఆ ముసలి పీనుగ ఎప్పుడూ నా బిడ్డ వెనకే కనిపించేది. దాన్ని పిశాచం ఎత్తుకుపోను! కోపం పట్టలేక అనేసింది తల్లి చేప.

'అమ్మా, దయచేసి అంతమాట అనకు. అతడు నా ప్రాణమిత్రుడు' చిన్న చేప బాధగా అంది. 'బాగుబాగు, చేపలకు నత్తలతో స్నేహమా! ఈ విడ్డూరాన్ని నేనింతవరకు వినలేదే, వాటి జాతి వేరు, మనజాతి వేరు' సాగదీస్తూ అంది పొరుగింటి చేప.

'నత్తలు చేపలకు శత్రువులు అన్నది కూడా నా జీవితంలో నేనింతవరకూ వినలేదు. మీ క్రూరత్వం కొద్దీ నా మిత్రుణ్ణి మీరు తరిమితరిమి ఈ ఊరునుండే వెళ్ళగొట్టారు!' ఆవేశంగా పలికింది చేపపిల్ల.

వీరి అరుపులు విని ఆ ఊరి చేపలన్నీ వీరి ఇంటిముందు గుమిగూడాయి. చేపపిల్ల మాటలవల్ల అన్నింటికి కోపం వచ్చింది. వాటికి తెలిసినంతవరకు ఊరు విడిచి వెళ్ళిపోతానని ఏ ఒక్క చేప గతంలో అనలేదు.

'నీమీద మేము దయ చూపుతామని, అనుకొంటున్నావా?' వయస్సు మళ్ళిన చేప ఒకటి అడిగింది.

దాని చెవులను మెలివేస్తేసరి, రెండవచేప తాళం వేస్తున్నట్లు పలికింది. (సశేషం)

బాలల దినం!

—శ్రీ యస్. హరగోపాల్

నిష్టదరిద్రం నిండుకొన్న దేశంలో
లేలేత పిల్ల(ల) మొక్కలకు
ఎలా నీరవపు చేతుల్లో చేస్తారు కుదుళ్ళు?
పౌష్టికాహార లోపంతో పాలిపోయిన
ఈ పసిపాపలు
ఎలా అవుతారు వెలుగుకళ్ళు?
ముప్పయిమూడేళ్ళ స్వాతంత్ర్యంలో
కలవారి ఇళ్ళలోనే గులాబీలు!
ఆకలిలో... చీకటిలో.... వటుకోర్పటిలో
మిగిలినవన్నీ వాడి వత్తలైన పూలు!
— ఈ దుర్దశ సాగినంతవరకూ
లేదు 'బాలల దినా'నికి అర్థం!
ప్రచారం బాకాలు తప్ప
జరిపే డాంబికాలన్నీ వ్యర్థం!

శిరమెత్తి ఎదిరించు!

రచన: డి. కమల, హైద్రాబాదు.

సోదరా! శిరమెత్తు!
సోదరీ! గళమెత్తు!
ప్రైవేటు యజమానుల దోపిడి
దానితో చిత్తు....చిత్తు!

• • • •

కష్టమేమో ఎక్కువాయె
జీతమేమో కోతలాయె.
ధరలతీరు చూడబోతే
అందకుండా పెరిగిపోయె:

• • • •

పగలంతా శ్రమపడినా
దిగులు మనకు తప్పదాయె
పిల్లా పాపలతో కలిసి
పస్తులే యిక మిగిలిపోయె!

• • •

ఎదిరించి అడిగితేను
ఉద్యోగం ఊడిపోవు!
పాలెగాళ్ళ వెన్నో అల్లి
కల్పింతురు మనకు చావు!

• • •

సోదరా! శిరమెత్తి ఎదిరించు!
సోదరీ! గళమెత్తి నినదించు!

గుసగుసలు

మొసలి కన్నీళ్ళు ఎన్నాళ్ళు?

మంగళగిరి సమితి బి.డి.ఓ., ఇ.ఓ. గార్ల చర్యలు రోజు రోజుకు శ్రుతిమించి రాగాన పడుతున్నాయి. వీరు ఉపాధ్యాయ సమస్యలపట్ల నిర్లక్ష్యం వహిస్తూ, వారిపై ఎంతో సానుభూతి ఉన్నట్లు మొసలి కన్నీళ్లు కార్చి దొంగనాటకం ఆడుతున్నారు.

సమితి యు.టి.యఫ్. శాఖ ఇచ్చిన నోటీసుపై 4-9-80 న శ్రీ బాలాజీసింగ్ (డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్) గారి సమక్షాన సంఘ ప్రతినిధులతో జరిపిన చర్చల ప్రకారం సీనియారిటీ లిస్టు తయారు చేసి బదిలీలు చేస్తామన్నారు. అయితే ఇంతవరకు సీనియారిటీ లిస్టు ప్రకటించలేదు. అక్రమ బదిలీలు ఆపలేదు.

కొంతమంది ఉపాధ్యాయుల్ని ఇంటికి రప్పించుకొని లంచం మేసి బదిలీ ఆర్డర్లు ఇచ్చినట్లు సమితిలో గుసగుసలు బయలుదేరాయి. అపైన ఇ.ఓ. (విద్య) స్కూళ్ళకు వెళ్ళి కులమత ద్వేషాలు రెచ్చగొట్టటం పరిపాటి అయింది. ఆ విషయం తెలిసి కూడా శ్రీ బి.డి.ఓ. కొంగ జపంచేస్తూ మౌనం వహిస్తున్నారు. మరి యీ దొంగ నాటకం ఎన్నాళ్లు?

గజానికొక గాంధారి కొడుకు

తూ. గో. జిల్లా తాళ్ళరేవు సమితిలో జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షులుగా చలామణీ అవుతున్న ఓ ఛోటానాయకుడున్నాడు దళారీగా వ్యవహరిస్తూ సమితి అధికారులకు లంచాలిప్పించటంలో ఆయన సిద్ధహస్తుడు. బదిలీల సమయంలో ఉపాధ్యాయుల్ని బెదిరించి వందరూపాయల నుండి ఐదొందలదాకా వసూలుచేసి కొంత అధికార్లకిచ్చి, కొంత స్వాహా చేయటం ఆయన కార్యక్రమం. ఇటువంటి జలగలపీడ టీచర్లు ఎంతత్వరగా వదిలించుకొంటే అంతమంచిది.

గుంటూరు జిల్లా, నర్సరావుపేట సమితి ఇ.ఓ (విద్య) కె. నాగభూషణం అవినీతి, అక్రమాలు పరాకాష్ఠకు వచ్చాయి. ముడుపు ఇస్తే తప్పు ఏపనీకాదు. ఇవ్వనివారిపై కక్షసాధింపు చర్యలు అతి మామూలయ్యాయి. జిల్లాశాఖ అతని అవినీతిపై అధికారులకు రిపోర్టు చేసింది. ఎంక్వయిరీ రానున్నదని తెలిసి అతను మరీ రెచ్చిపోతున్నాడు. విజిట్ల పేరుతో పాఠశాలలకు వెళ్ళి టీచర్లపై నత్తిడి తెస్తున్నాడు. సంఘాన్ని, కార్యకర్తల్ని కాంరాస్తానన్నట్లు పిచ్చెక్కిన విధంగా ధాంధూంలు చేస్తున్నాడు కాన అతని అవినీతి, అక్రమాలు రుజువుకావటానికి ఎంక్వయిరీకి తగిన పరిస్థితులుండటానికి నదరు ఇ.ఓ. ను వెంటనే బదిలీచేయాలని, అపిదప ఎంక్వయిరీ జరపాలని డైరెక్టర్ ఆఫ్ స్కూలు ఎడ్యుకేషన్ ను జిల్లాశాఖ కోరింది. ఉద్యమాన్ని అణచటం ఎవరితరమూ గాదని, అలా నిరంకుశంగా ప్రవర్తించేవాళ్ళే కాలగర్భంలో కలిసిపోతారని ఇ. ఓ గారికి గుర్తుచేస్తున్నాము.

గన్నవరం బి. డి. ఓ. వికృత చర్యలు

'అసలే కోతి ఆపైన దయ్యంపట్టింది.... నిప్పుతొక్కింది... తేలు కుట్టింది' అన్నట్లు తయారయినది గన్నవరం బి. డి. ఓ. వికృతచర్యలు. విజిట్ల పేరుతో పాఠశాలల్ని దర్శించటం, తనకు సంబంధంలేని విద్యా విషయాల మీద పిల్లల్నీ, ఉపాధ్యాయుల్నీ ప్రశ్నించటం, పిల్లలముందు టీచర్లను హేళనగా మాట్లాడటం పరిపాటి అయింది.

— సీతారామపురం పాఠశాలకు వెళ్ళి లేడీటీచర్ (ఆమె పేరు అపరంజం) పేరు నుద్దేశించి 5వ తరగతి పిల్లల్ని 'అపరంజం' అంటే ఏమిటి? అని అడిగేట్ట పిల్లలు చెప్పకపోగా ఆ లేడీ టీచర్నే అడిగేట్ట 'మేలిమి బంగారం' అనిచెప్పగా 'పిల్లలకెందుకు చెప్పలేదు' అని హేళన చేయటం జరిగింది

— వెల్దిపాడు స్కూలుకువెళ్ళి 'నీ దొక్క చించుతాను' నిన్ను డిస్మిస్ చేస్తానని పిల్లల ముందు టీచర్లను బెదిరించటం జరిగింది.

— వేంపాడు స్కూలుకువెళ్ళి ఆ పాఠశాల కండెక్ట్రిస్ను 'నీవయస్సెంత? నీకు ముట్లు ఆగుతున్నాయా?' అని అడిగేట్ట యీ ప్రబుద్ధుడు. 'కమ్మబూబు టీచర్ ఏది?' అని మతాంతర వివాహం చేసుకొన్న మరో లేడీ టీచర్ను హేళన చేశాట్ట.

అత్కూరు పాఠశాలకు వెళ్ళి 'బేబీ సరోజిని' అనే లేడి టీచర్ని 'నువ్వు చిన్న పాపవా?' అని హేళన చేశాట్ట.

అంతేగాదు కండక్టర్ల వయసు సర్టిఫికెట్లు ఇవ్వవద్దని డాక్టర్లను బెదిరించటం. నాల్గునెలల క్రితం కంటింజెంటు గ్రాంట్లు డి.ఇ.ఓ ఆఫీసుకు వచ్చినా తెప్పించి ఇవ్వకపోవటం, ఆ విషయం రిప్రజెంట్ చేయటానికి వెళ్ళిన జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ యేసు రత్నంగారిని 'ఐవిల్ కిల్ యూ' అంటూ జవానుచేత గెంటించటానికి ప్రయత్నించటం. ఆయనకు చెక్ పవర్ లేకుండా చేయటం. సమితి శాఖ ప్రధానకార్యదర్శి శ్రీ పి. శ్రీరాములు అధికారులకు రిప్రజెంట్ చేసిన సమస్యల్ని కరపత్రంవేయగా సంజాయిషీమీద సంజాయిషీలు అడగటం - ఇలా మితిమీరుతున్నాయ్ ఈయన వికృత చర్యలు! ఈ తుగ్లక్ చర్యలు ఇక సాగవని ఇది గ్రహించి కొవ్వు కొండను దిగానటమేనని నదరు బి. డి. ఓ ను హెచ్చరిస్తున్నాము.

గాదెకింద పందికొక్కులు

శ్రీకాకుళం జిల్లా సంతమాగులూరు సమితి బ్లాక్ డెవలప్మెంటు ఆఫీసరు శ్రీ డి. బసవనాగయ్యగారి లంచగొండితనం హద్దులు మీరింది. సమితి ఆఫీసు గుమాస్తా శ్రీ వెంకటరామయ్య, దళారైన సుబ్బారెడ్డి, నాగమల్లు సింగ్ గార్ల సహకారంతో వీరి అవినీతి చర్యలు తారాస్థాయికి చేరినవి. సంతమాగులూరులో జూనియరు లేడీ కమిటీకి తాము విరాళమివ్వాలని, దీ కిగాను ఉపాధ్యాయులు చందాలివ్వాలని, ప్రతి పాఠశాలకు టీపుతీసుకుని, ప్రధానోపాధ్యాయుల వద్ద రు. 100లు అసిస్టెంటు ఉపాధ్యాయుని వద్ద రు. 50/-లు నిర్బంధంగా వసూలు చేశారు. కమిటీ వారిని అడిగితే దానితో మాకు సంబంధం లేదన్నారు. ఈ విధంగా యిప్పటికి 40 వేలు వసూలు చేశారు (2) నూతన వేతనాల ఫిక్సేషను సగం మందికి చేశారు. వారి అరియరు బిల్లులు సమితి ఆఫీసు గుమాస్తాలే తయారుచేసి, ఆఫీసుకు పిలిపించుకొని ప్రధానోపాధ్యాయులచే సంతకాలు చేయించి గ్రాంటు ఒకరి పేరు మీద విడుదలైతే చెల్లింపు మరొకరికి చేశారు (3) స్కాలర్ షిప్పులు యిస్తూ ప్రతి పాఠశాలకు 150-250 వరకు తగ్గించి యిచ్చి స్వాహా చేశారు. (4) ప్రభుత్వం యిచ్చిన పలకలు, గిఫ్టుపుస్తకాలు ఎన్ని పాఠశాలలకు పోయినవో, ఎన్నిమార్కెటుకు

జనరల్ ఫండు సంరంభం

యు.టి.యఫ్. ఉద్యమ అవసరాలకు ఒకరోజు జీతం జనరల్ ఫండుగా ఇవ్వాలని పిలుపు ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఆ పిలుపు ఉపాధ్యాయులు ఉవ్వెత్తుగా అందుకున్నారు. కార్యకర్తలు అహోరాత్రులు కృషి చేస్తున్నారు.

తూ. గో. జిల్లాలో

అమలాపురం సమితిలో 2 వేలు, పట్టణంలో వేయి, పి.గన్నవరంలో వేయి, రాజోలులో 2 వేలు, రాజానగరంలో 2 వేలు, సామర్లకోటలో 2 వేలు, యిప్పటికి వసూలు అయ్యాయి. మిగిలిన ప్రాంతాలలో కార్యక్రమం చురుకుగా సాగుతోంది.

ప.గో. జిల్లాలో

పెనుమంట్ర మహాసభ సందర్భంగా వసూలు చేసి, జిల్లా రాష్ట్ర శాఖలకు రెండేసివేలు యిచ్చారు, మొగల్తూరులో వేయి, పాలకొల్లులో 1200 వసూలు అయింది పాలకొల్లు పట్టణశాఖ జిల్లాకు రు. 600, రాష్ట్రానికి రు. 600, యిచ్చి తాలూకాకు నామమాత్రంగానే పుచ్చుకొని ఆదర్శప్రాయులయ్యారు. మిగతా ప్రాంతాలలో వసూళ్ళు జరుగుతున్నాయి.

గుంటూరు జిల్లాలో

పల్నాడు తాలూకాలో 2 వేలు, అమృతలూరు సమితిలో వేయి, తెనాలి సమితిలో వేయి, ఈమని సమితిలో వేయి వసూలు అయ్యింది. మిగతా వాటికై కృషి జరుగుచున్నది.

ప్రకాశం జిల్లాలో

ఉలవపాడు సమితిలో 4 వేలు యిప్పటికే వసూలు అయింది. మిగిలిన అన్ని శాఖలు యిప్పుడు కార్యక్రమంలో వున్నాయి.

ఖమ్మం జిల్లాలో

కొత్తగూడెం సమితి పిలుపు యివ్వకుండానే 2 వేలు వసూలు చేసియిచ్చింది. తిరిగి ఇప్పుడు జిల్లా అందరితోపాటు జనరల్ ఫండు కార్యక్రమంలో తలమునకలై వున్నది.

యం. టి. యఫ్.

పోయినవో దేవుడికే ఎరుక (5) రిటైరయిన ఉపాధ్యాయుల పెన్షను పేపర్లు, అరియర్లు తొక్కిపట్టి లంచాలిచ్చిన వారికే చెల్లిస్తున్నారు.

(6) తాత్కాలికంగా నియమించబడిన డి. యి. ఓ. లకు పే ఫిక్సేషను చేయక బేరాలకు రమ్మని కబురు పంపుతున్నారు.

(7) మధ్యాహ్న భోజన పథకానికి సమితి వాటా డబ్బు పాఠశాలలకు ఇయ్యకనే స్వాహా చేశారు.

(8) విద్యా విస్తరణాధికారి సంతకాలు లేకనే బిల్లులు చేశారు.

— విచారణ జరిపి చర్యతీసుకోవాలని కోరుతున్నాం

●●●



నికారుగ్వాలో నిరక్షరాస్యతా నిర్మూలన

—శ్రీ కె. సాంబశివరావు, ఎం.ఎస్‌సి; పిట్టలవానిపాలెం

లాటిన్ అమెరికాలో అసహ్యకరమైన, బహుకాలం పాలించిన పోలీసు నియంతృత్వాలలో నికారుగ్వాకు చెందిన సోమోజా కుటుంబ నియంతృత్వం ఒకటి. ఈ నియంతృత్వంపై నికారుగ్వా విప్లవం విజయం సాధించి రెండవ సంవత్సరం జరుగుతున్నది. యుద్ధంవలన విచ్ఛిన్నమైపోయిన ఆర్థిక రంగ పునర్నిర్మాణం, కొత్త రాజ్య పరిపాలనా వ్యవస్థను ఏర్పాటుచేసి, కట్టుదిట్టం చేసుకోవడం, నిజమైన ప్రజాస్వామ్యాన్ని దేశంలో నెలకొల్పుకోవటం, ఉత్తమమైన జీవన స్థితులను కల్గించుకోవటం— ఇవన్నీ ముందు ముందు ఎదుర్కోవలసిన ఇబ్బందులు.

దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సామాజిక రుగ్మతలు— వ్యాధులు, నిరక్షరాస్యత. ఇవి మూడు సంవత్సరాల ఇంపీరియలిస్టు, సోమోజా పరిపాలన వారసత్వం. వీటిని తొలగించటానికి విప్లవ ప్రభుత్వం తన శక్తియుక్తులన్నిటినీ కేంద్రీకరిస్తున్నది.

ప్రతిపురుషునికి, స్త్రీకి బిడ్డకు ఆరోగ్యవిషయమై హక్కును హామీ ఇవ్వటం విప్లవ ప్రధాన ఉద్దేశాలలో ఒకటి. ఆ దేశంలో మలేరియా విస్తృతంగా ఉంది. ప్రభుత్వం మలేరియా నిర్మూలనకై యుద్ధప్రాతిపదికపై చర్యలు తీసుకుంటున్నది. పోలియో, కంఠసర్పి (డిఫ్తీరియా) నివారణకు భారీఎత్తున టీకాల ఉద్యమాలు మొదలయ్యాయి. గతంలో డాక్టర్లు అనేవారిని ఎరుగనే ఎరుగని ప్రాంతాలలో వైద్యశాలలు, వైద్యసహాయకేంద్రాలు ప్రారంభించబడ్డాయి. నగరాలలో ఆరు పెద్ద వైద్యాలయాలు నిర్మాణమవుతున్నాయి.

నిరక్షరాస్యతా నిర్మూలన అత్యధిక ప్రాధాన్య కార్యక్రమంగా ప్రకటించబడింది. ఈ సంవత్సరారంభంలో ప్రభుత్వం ఐదుమాసాల నిరక్షరాస్యతా వ్యతిరేక కార్యక్రమం ఒకటి ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని కొనసాగించటానికి 95 000 మంది యువతీ యువకులు మారుమూల గ్రామాలకు, అడవులలోను కొండల్లోను మరుగు పడివున్న గ్రామాలకు తరలివెళ్ళారు. క్యూబా మంది కూడా ఒక దళాన్ని పంపించినారు. అగస్టు చివరిలో ఈ కార్యక్రమ ఫలితాలు ఇలా ఉన్నవి. 406 000 మందికి చదవటం, వ్రాయటం నేర్పబడింది. 200 000 మందికి తరువాత దశలో బోధన జరుపుతారు.

ఈ నిరక్షరాస్యత వ్యతిరేక ఉద్యమం విప్లవమార్గం అర్థాన్ని ప్రజలు సరిగా అవగాహన చేసుకోవటానికి తోడ్పడింది. ఈ ఉద్యమాన్ని విప్లవప్రతిఘాత శక్తులు అపహాస్యం చేయటానికి ప్రయత్నించటంలోనూ, టెర్రరిస్టుముఠాలు ఈ బోధన బృందాలపై దాడి, హత్యా ప్రయత్నాల ద్వారా ఆటంకాలు కల్పించటానికి ప్రయత్నించటంలోనూ ఆశ్చర్యమేమున్నది? అదివారి సహజస్వభావం.

(న్యూటైమ్స్ సౌజన్యంతో)

సింగరాజుకు పశ్చిమబెంగాల్ విద్యామంత్రి జవాబు

(ఎ.పి.టి.యఫ్. నాయకుడు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య పశ్చిమబెంగాలు ప్రభుత్వానికి లెటరు వ్రాస్తూ, ఆ వివరాలు 1980 ఆగస్టు ఉపాధ్యాయలో "పశ్చిమ బెంగాలులో విద్యారంగ దుస్థితి" అనే హెడ్డింగులో ప్రచురించారు. కాని దానికి పశ్చిమబెంగాలు విద్యామంత్రి యిచ్చిన జవాబు రెండునెలలు అయినా తన పత్రికలో ప్రచురించటానికి పూనుకోలేదు. ఆ ప్రభుత్వంపై బురద చల్లడానికి చూపిన తొందర, వాస్తవాలు వివరించిన జవాబు ప్రచురించడానికి చూపలేదు. పాఠకులకు వాస్తవాలు చెప్పే నైతిక ధర్మంకూడా వారు పాటించలేదు.

అక్కడ కొందరు అభివృద్ధి నిరోధకులు, ప్రభుత్వాన్ని అల్లరిపాలు చేయటానికి పూనుకున్నదానిలో వీరు భాగస్వాములు కావడం అవకాశవాదానికి పరాకాష్ఠగానే భావించాలి.

పశ్చిమ బెంగాలులో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఏవిధమైన అగ్రిమెంటు లేకుండా నేరుగా జీతాలు యిస్తున్న విషయము, విద్యారంగంలో అనేక ప్రగతిశీలమైన చర్యలు, సిలబసు మార్పు, నిరుద్యోగ భృతి, వ్యవసాయ కూలీలు, రైతులు, వితంతువులకు పెన్షన్, పనిలేని రోజులలో భృతి కల్పన లాంటి అభివృద్ధికరమైన చర్యలు వీరి కంటికి కన్పించక పోవడం విచారించదగ్గది. సం॥)

దియర్ శ్రీరామకృష్ణయ్యా,

పశ్చిమబెంగాల్‌లోని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు విద్యారంగంలో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులు సమర్పించిన 16 అంశాల విజ్ఞాపన పత్రాన్ని పురస్కరించుకుని మీరు ఆగస్టు 2వ వ్రాసిన ఉత్తరం అందింది. ఆ పత్రం వారు అధికారికంగా పంపలేదు. వారి ప్రతినిధులు నన్ను కలవనూలేదు, పత్రంలోని అంశాల వివరాల లోనికి వెళ్ళబోయేముందు ఒక విషయం స్పష్టంచేయగలను. పశ్చిమ బెంగాల్‌లోని పరిస్థితి ఉపాధ్యాయులను నిరాశా నిస్పృహలకు గురిచేసేదిగా లేదు. చిక్కులతోకూడిన ముఖ్యమైన సమస్యలను ఇంతకు ముందే పరిష్కరించడం జరిగింది. ఇతరసమస్యలను కూడా వరుస క్రమంలో పరిష్కరించడానికి యత్నిస్తున్నాము. పశ్చిమ బెంగాల్ వామపక్ష ఐక్యసంఘటన ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలను విద్యారంగానికి సంబంధించినంతవరకు నెరవేర్చగలిగిందని చెప్పడం అప్రస్తుతం కాదనుకుంటాను. ఇచ్చట మేమేవిధంగా విద్యార్థుల వారి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల మన్ననలు పొంద గలిగామనే విషయం అంశాలవివరణలోనికి వెళ్ళినప్పుడు మీకవగతం కాగలదు.

'ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టడాని కవకాశాలు' 'భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో' అనడంలో మీ ఉద్దేశాలేవో స్పష్టంగా వ్యక్తం చేయలేదు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వార్షిక విద్యా ప్రణాళికకు నిధుల నెలా కేటాయించిందో గమనించండి.

సంవత్సరము	ప్లాను (రూపాయలు)	నాన్ ప్లాను (రూపాయలు)
1976-77	22,09,42,000	92,16,70,000
1977-78	24,92,66,000	1,07,42,02,000
1978-79	35,09,85,000	1,45,40,12,000
1979-80	47,75,94,000	1,58,07,82,000
1980-81	48,41,54,000	1,79,30,31,000

(కళాసంస్కృతులకు భవనాలకు నిధులు ప్రత్యేకించి కేటాయించబడినవి)

గత మూడు సంవత్సరాలలో సాధించిన ఫలితాల వివరాలు:

1. 1977 లో 6 వ తరగతివరకు ఉచితవిద్య, 1980 నుండి 10 వ తరగతివరకు ఉచితవిద్య, 1981 నుండి 12 వ తరగతివరకు ఉచితవిద్య.

2. ఇంతకుముందు 8000 ఉన్నతపాఠశాలలో 3000 పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం పూర్తి కాలీ డెఫిసిట్ స్కీములో వుండే వారు. గత మూడు సంవత్సరాలలో ఉన్నత పాఠశాలలన్నీ ఈ స్కీముక్రిందికి తీసుకొనిరాబడినవి.

3. బోధనా స్థాయిని పెంచడానికి 12000 క్రొత్తఉద్యోగాలు సృష్టించబడినవి.

4. ఇంతకుముందు పాఠశాలలు లేని ప్రాంతాలలో ప్రతి సంవత్సరం కొన్ని క్రొత్త పాఠశాలలు నెలకొల్పబడుతున్నవి.

5. పాఠశాల భవనముల అద్దెలకు, పన్నులకు నిధులు కేటాయించబడినవి. 1700 పాఠశాలల నిర్మాణానికి, మరమ్మతులకు, అదనపు గదులను నిర్మించడానికి షుమారు 6 కోట్ల రూపాయలు కేటాయించబడినవి.

6. 1972-76 సంవత్సరాలలో తొలగించబడిన 500 మంది ఉపాధ్యాయులకు తిరిగి ఉద్యోగవసతి కల్పించబడింది.

7. అనుభవమున్న మద్రాసు ఉపాధ్యాయులకు యితరులకు క్రొత్త వేతనాలు నిర్ణయించబడినవి.

8. 1000 హయ్యర్ సెకండరీ పాఠశాలకు ఉపాధ్యాయులు యితరఉద్యోగులు, గ్రంధాలయోద్యోగులకు క్రొత్తగానియమించడం జరిగింది.

9. ప్రభుత్వేతర ఉన్నత పాఠశాలలలోని వ్యాయామ విద్య యితర ఖర్చులకు ప్రభుత్వం నిధులను సమకూరుస్తుంది.

10. 400 మంది పార్టుటైం క్రాఫ్టు టీచర్స్‌ను పూర్తి పని చేసే ఉపాధ్యాయులుగా మార్చడం జరిగింది.

11. జాతీయం చేయబడిన బ్యాంకుల ద్వారా ఉపాధ్యాయుల నెల జీతములు అందజేయడం జరుగుతున్నది.

12. అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు యితర ఉద్యోగులకు సంవత్సరమునకు రు. 100 లు ఎక్స్‌గ్రేషియో 3సం॥ల నుండి చెల్లించబడుతుంది.

13. ఉపాధ్యాయులకు యితర ఉద్యోగులకు కరువుభత్యం నాలుగంచెలుగ పెంచడమైనది.

14. సెకండరీ విద్యాబోర్డు, హయ్యర్ సెకండరీ విద్యా కౌన్సిల్ పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తూ పరీక్షలు జరిగిన 3 నెలల లోపల ఫలితాలను ప్రకటించడమేగాక గుట్టలుగా పడివున్న 5 లక్షల సర్టిఫికెట్లను పంచిపెట్టినది. విద్యార్థులకు ఉపయోగకరంగా వుండే విధంగా పాఠ్యవిషయాలలో మార్పులు తీసుకొనిరాబడినవి.

15. పాఠశాలలకు 5000 రేడియోలు సరఫరాచేసి వివిధ విషయాలపై రేడియో పాఠాలు నిర్వహించడం జరుగుతున్నది.

16. ఉద్యోగ విరమణానంతరం పొందే పెన్షను తాత్కాలికంగా పెంచబడింది.

17. పశ్చిమబెంగాల్ ఉన్నతవిద్యాబోర్డు సవరించబడి ప్రజా స్వామ్య యుతం చేయబడింది.

18. ఉన్నత పాఠశాల విద్యను ప్రోత్సహించడానికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న ఫలహారం, బట్టలు సరఫరా చేయబడుతున్నవి.

19. శిక్షణపొందని అనుభవమున్న ఉపాధ్యాయులకు శిక్షణతో ప్రమేయం లేకుండ యింక్రిమెంట్లు మంజూరు చేయబడుతున్నవి.

20. క్రొత్తగా గుర్తింపబడిన పాఠశాలల ఉపాధ్యాయుల జీతాలు ప్రభుత్వమే భరిస్తున్నది.

21. షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులు హాస్టలుతో వుంటే హాస్టలు ఖర్చులు; బయట వుంటే వారి కనీసావసరాలకు సరిపడే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తున్నది.

ప్రాథమిక విద్య

1. పాఠశాలలు లేని ప్రాంతంలో 3400 కొత్త పాఠశాలలు నెలకొల్పబడినవి.

2 ప్రాథమికవిద్య నేర్చుకొనే 31 లక్షలమంది బాల బాలికలకు భోజనవసతి కల్పించబడింది.

3. 3000 పాఠశాలల భవనాలు 8 కోట్లరూపాయల ఖర్చుతో నిర్మాణంలో వున్నవి.

4. షెడ్యూల్డు కులము, షెడ్యూల్డు తెగలకు చెందిన బాల బాలికలలో 100%కు పాఠశాలందుస్తులు ఉచితంగా అందజేయడం జరుగుతున్నది.

5. ప్రాథమిక విద్యనార్జించే బాలబాలికలందరికి పలకలు, పాఠ్యపుస్తకములు నోటుపుస్తకములు ఉచితముగా సరఫరా చేయబడుతున్నవి.

6. ప్రభుత్వ గ్రాంట్ల నుండి ప్రాథమిక పాఠశాలలన్నిటికి బోధనోపకరణాలు ఫర్నిచర్ సమకూర్చబడుతున్నవి.

7. అంతర్జాతీయ బాలల సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలో వ్యాయామ విద్య, ప్రవేశ పెట్టబడినది.

8. ప్రాథమిక విద్యకు సంబంధించిన క్రొత్త పాఠ్యాంశాలను ఎంపిక చేసి ఉపాధ్యాయులకు శిక్షణాతరగతులు ఈ సంవత్సరం నిర్వహింపబడుతున్నవి.

9. 2900 ప్రాథమిక ఉపాధ్యాయుల ఉద్యోగాలు అదనంగా సృష్టించబడినవి.

10. 2,25,000 మంది ఉపాధ్యాయులు 4 దఫాలుగా పెంచిన కరువుభత్యాన్ని మరియు ఎక్స్‌గ్రేషియోను పొందుతున్నారు.

పైన యిచ్చిన వివరాలు మీకొక అభిప్రాయాన్నిస్తాయి కాబట్టి నేనింకా వివరాలు యిస్తూ పోనక్కరలేదనుకుంటాను.

కళాశాల విద్య వయోజన విద్యారంగాల్లో యిలాంటి చర్యలే తీసుకొనబడినవి.

వేతనాలు పెంచే విషయం సమగ్రంగా పరిశీలించి తగు సిఫార్సులు చేయడానికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించింది. వారి సిఫార్సులింకా అందలేదు. తాత్కాలిక చర్యగా కరువుభత్యాన్ని పెంచడం, బోధనేతర సిబ్బందికి వేతనాలు పెంచడం జరిగింది.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన బాల బాలికల నెక్కువగా ఆకర్షించే విధంగా పాఠశాలలను రూపొందించాలనే సంకల్పంతోవుంది ప్రభుత్వం. ఆ ఉద్దేశ్యంతోనే విద్యార్థులనుండి నామమాత్రపు వసూళ్ళు క్రమబద్ధంగా చేస్తుంది. ప్రభుత్వం సిబ్బంది ఖర్చుకు యింటి అద్దె కింద ఆటలకు గ్రాంట్లు మంజూరు చేసింది. పాఠశాలల అజమాయిషీ నిర్వహిస్తున్నవారికి ఈ వసూళ్ళ కొంత సమస్యగా తోచవచ్చుగాని అందరికీ ఈ ఉచితవిద్య సందుబాటులోనికి తీసుకొనిరావడానికి యిది తప్పనిసరి అవుతుంది. ఇది కేవలం ప్రభుత్వ బాధ్యతేగాదు. విద్యారంగానికి సంబంధించిన అందరి బాధ్యత. ఇలాంటి సమస్యల నధిగమించడానికి ప్రజా సహకారాన్ని పొందడానికి యత్నిస్తున్నాం.

ప్రభుత్వేతర సంస్థలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు యితర ఉద్యోగులకు పశ్చిమ బెంగాల్ సెకండరీ బోర్డు నిబంధనల ద్వారా భద్రత కల్పించబడింది.

బోధనేతర ఉద్యోగులకు కూడ అప్పీలింగ్ కమిటీకి అప్పీలు చేసుకునే హక్కు కల్పించబడింది. పాఠశాలల పజమాయిషీ చేస్తున్న కమిటీలకు వారు వారి ప్రతినిధులను ఎంచుకొనవచ్చు. విచక్షణా రహితంగా ఉద్యోగాల నుండి సస్పెండు చేయడం తొలగించటం లాంటి విమర్శల కవకాశమేలేదు. ప్రభుత్వ ఉపాధ్యాయ సంబంధాలను ఉపాధ్యాయ సంఘాలు సెకండరీబోర్డు సూచనల మేరకు పరిశీలించి సవరించడం జరిగింది. మా విధానాల వలన ఉద్యోగులకేమైనా యిబ్బందులుంటే వాటిని నివారించడానికి కృతనిశ్చయులమై యున్నాము.

జూనియర్ హైస్కూలు ఉపాధ్యాయుల యితర సిబ్బంది జీతాలు

1971 కి పూర్వం గుర్తింపుపొందిన జూనియర్ హైస్కూల్ ఉపాధ్యాయులు పెందబడిన జీతమైన 57-00 + 7-50 + 30.00 రు. 94.50 ప్రభుత్వం నుండి పొందేవారు. యితర జూనియర్ హైస్కూళ్ళు ప్రభుత్వం నుండి గ్రాంట్లరూపంలో కొద్దిమొత్తాలు పొందేవి. అప్పుడు ఉపాధ్యాయునిజీతం రు. 110 + 7-50 + 57 + 30 రు. 204-50. కాని పాఠశాలలు చెల్లించగలిగేస్థితిలో వుండేవికావు. అలాంటి పాఠశాలల నన్నిటినీ శాలరీ డెఫిసిట్ స్కీము క్రిందికి తీసికొనివచ్చి ఉపాధ్యాయునికి రు. 300 లు బేసిక్ + కరువు భత్యం (ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలతోసహా) యివ్వడం జరుగుతోంది. కాబట్టి మీ 7వ పేరాలోని అభియోగం అర్థరహితం.

సెకండరీబోర్డు చట్టం సవరించబడింది. సవరించబడిన చట్టం ప్రకారం బోర్డులో ఎక్కువమంది ఉపాధ్యాయుల నుండి, స్థానిక సంస్థల ఉద్యోగులనుండి ప్రజాప్రతినిధుల నుండి ఎన్నుకోబడతారు. దీనిలోని నిబంధనలకు తుదిరూపం యిచ్చేలోగా తాత్కాలికంగా సెకండరీ బోర్డు ఏర్పాటు చేయబడింది. విజ్ఞాపన పత్రంలో సంతకం చేసిన సభ్యులతో సహా అన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు సెకండరీ బోర్డులో స్థానం కల్పించడం జరిగింది.

జీతాలు చెల్లించుట, ఉపాధ్యాయులను, యితర ఉద్యోగుల ఉద్యోగాలు స్థిరపరచుట క్రమబద్ధం చేయబడ్డాయి. ఇంకా మిగిలి వున్న సమస్యలు జిల్లా విద్యాశాఖాధికారుల సహాలపై పరిష్కరిస్తాం. ఉన్నత విద్యార్హతలు గలిగిన ఉపాధ్యాయుల సమస్యలు యిప్పటికే పరిష్కరింపబడినవి.

సెకండరీ విద్యాడైరక్టరు సిఫార్సులమేరకు సెకండరీబోర్డుచే

(మిగతా 17 వ పేజీలో)

? ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : శ్రీ వాదెళ్ళ సీతారామాచారి

శ్రీ దెందుకూరి దుర్గాప్రసాద్, చాట్రాయి, కృష్ణాజిల్లా,

ప్రశ్న : "భాషా ప్రవీణ యోగ్యతతోపాటు, పండిట్ ట్రయినింగు పొంది అందులో ఉత్తీర్ణుడనైన నేను 1972 సం॥లో గ్రేడు II తెలుగు పండిట్‌గా సర్వీసులో ప్రవేశించాను. జి.ఓ. యం.యస్. నెం 1046లో "గ్రాడ్యుయేటు విత్ పండిట్ ట్రయినింగు లేక యీక్వివలెంట్ ట్రయినింగు క్వాలిఫికేషన్- వన్ ఇంక్రిమెంటు" అనియున్న ఆదేశము మేరకు 1974 స్కేలులో నాకు ఒక అదనపు యింక్రిమెంటు మంజూరు కాబడుటకు అవకాశమున్నదా? లేదా? తెలియజేయండి.

జవాబు : ఆంధ్రయూనివర్శిటీవారి "భాషాప్రవీణ" యోగ్యత గ్రాడ్యుయేటు యోగ్యతతో సమానమైన యోగ్యత అగుటవలన మీరు యీ ప్రశ్నలో నమోదుచేసిన ఆదేశముమేరకు 1974 స్కేలులో మీకు ఒక అదనపు యింక్రిమెంటు మంజూరు కాబడుటకు అవకాశమున్నది. అప్లయిచేసి ఫలితమును పొందండి.

ప్రశ్న : 1971 సెకండరీగ్రేడు టీచరు గ్రేడు II హిందీ పండిట్‌గా ప్రమోటు అయి 1974 పేస్కేల్సులో యున్నారు. ఆయనకు జి.ఓ.యమ్.యస్. నెం. 1046 ప్రకారము సెకండరీగ్రేడు ట్రయినింగుకు అదనపు యింక్రిమెంటు లభిస్తుందా? తెలుపగలరు.

జవాబు : మీరు పేర్కొన్న యీగ్రేడు II హిందీపండిట్‌కు సెకండరీగ్రేడు ట్రయినింగు అదనపు యోగ్యతగాదు. ఆయనకు హిందీలోయున్న ఎకడమిక్ యోగ్యతతోపాటు ఇది ట్రయినింగు యోగ్యతగాయుంటుంది. అందువలన ఆయనకు యెటువంటి అదనపు యింక్రిమెంటు మంజూరు అగు అవకాశములేదు.

శ్రీ పి. వెంకటేశ్వరరావు, యు. టి. యఫ్ రాజుపాలెం యూనిట్, గుంటూరుజిల్లా.

ప్రశ్న: నాన్‌గవర్నమెంటు పాఠశాలల ఉపాధ్యాయులకు సరెండరు లీవు సదుపాయాన్ని ఎప్పటి నుండి ప్రభుత్వం కలుగజేసింది? అందుకు సంబంధించిన వివరములు తెలియజేయండి?

జవాబు : తే 1-3-1979 నుండి అమలులోనికి వచ్చునట్లుగా యీసదుపాయాన్ని నాన్‌గవర్నమెంటు పాఠశాలల ఉపాధ్యాయులకు పొడిగిస్తూ ప్రభుత్వం జి.ఓ.యమ్.యస్. నెం. 418 ఎడ్యుకేషన్ తే 18-4-79 న జారీచేసింది. ఆ జి.ఓ. 2(I) లో "The facility of encashment of surrender leave sanctioned to govt servants be extened to the teachers in all the non-govt schools and colleges under all managements (Viz) zillaparishads, panchayat samithis, municipalities and Aided private managements with effect from 1-3-79" అనియున్న ఆదేశమును పరిశీలించండి.

ప్రశ్న : తే 1-3-79 నాటికి కూడబెట్టిన ఎరండు లీవులో యెంత గరిష్ట పరిమితిగల శలవును సరెండరు జేసుకొనుటకు అవకాశము కల్గించారు. వివరించండి.

జవాబు : తే 1-3-79 నాటికి కూడబెట్టిన ఎరండు లీవులో 8 రోజులు, 7 రోజులు అను రెండు భాగములుగా మొత్తము 15 రోజుల గరిష్ట పరిమితి గల శలవును మాత్రమే సరెండరుద్వారా ఎన్‌క్యాష్ జేసుకొనుటకు యీ జి.ఓ. ద్వారా అవకాశము కల్గించారు. ఈ జి.ఓ. 2 (II)లో "The encashment of leave accumulated up to the date (i.e) 1-3-79 be permitted only up to a maximum of 15 days broken up into two parts of 8 days and 7 days" అనియున్న ఆదేశమును పరిశీలించండి.

ప్రశ్న: రెండుభాగములుగా విడగొట్టి ఎన్‌క్యాష్ జేసుకొనుటకు అనుమతించిన యీ 15 రోజుల ఎరండు లీవును ఎప్పటిలోగా సరెండరుద్వారా ఎన్‌క్యాష్ చేసుకొనుటకు అనుమతించినారు?

జవాబు: రెండు భాగములుగా విడగొట్టినదానిలో మొదటి 8 రోజులను 1979-1980 సం॥లకు సంబంధించిన 2 సంవత్సరాల బ్లాకు పీరియడులోను, మరియు రెండవ 7 రోజులను 1981-1982 సం॥లకు సంబంధించిన 2 సం॥ల బ్లాకు పీరియడులోను. అనగా 1982 సం॥ చివరకు యీ 15 రోజుల శలవును సరెండరు ద్వారా ఎన్‌క్యాష్ చేసుకొనవచ్చును. ఈ జి.ఓ. 2(III)లో "The first 8 days be permitted to be encashed in a block period of 2 years 1979-'80 (calender years) and second 7 days be permitted to be encashed in the block period 1981-'82 (calender years) అనియున్న ఆదేశమును పరిశీలించండి.

ప్రశ్న : ఈ బ్లాకు పీరియడు ముగిసిన పిదప యీ సరెండరు విధానము యెట్లు మారును?

జవాబు : ఈ పీరియడ్లు ముగిసిన పిదప, నాన్‌గవర్నమెంటు పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల వలెనే లీవు సరెండరు చేసుకొనుటకు అనుమతించబడుదురు. ఈ జి.ఓ 2(IV)లో "After the expiry of block Periods (ie) after 1982 (from 1983) they may be allowed to surrender earned leave as in the case of Government teachers according to their elegibility" అనియున్న ఆదేశమును పరిశీలించండి.

ప్రశ్న : జి. ఓ. యమ్. యస్. నెం 382 ఎడ్యుకేషన్ తే. 14-5-80 మేరకు లీవు రిజర్వేషను పొందిన ఉపాధ్యాయులు నిలువలోనికి వచ్చిన ఆ శలవును సరెండరు జేసుకొని డబ్బుచేసుకొనుటకు వీలున్నదా? లేక శలవుగానే వాడుకొనవలెనా? తెలియజేయండి.

జవాబు : నిలువలోవున్న ఎరెండు లీవును సరెండరుద్వారా ఎన్ క్యాష్ చేసుకొను సదుపాయమున్నప్పుడు, పరిమితుల మేరకు ఎన్‌క్యాష్ చేసుకొనుట అభ్యంతరముగాదు - అట్లే అవుసరమైన మేరకు శలవుగాగూడ వాడుకొనవచ్చును.

రఘుపతిపేట : స్థానిక హైస్కూలు విద్యార్థుల, ఉపాధ్యాయుల, తలిదండ్రుల సమావేశం 22-8-80న శ్రీ డి. వెంకటరెడ్డి (హెడ్మాష్టర్) గారి అధ్వర్యాన జరిగింది. దాదాపు 120 మంది తలిదండ్రులు వచ్చారు. విద్యా విధానంలోని లోటుపాట్లను, దాన్ని సరిచేయాల్సిన పద్ధతిని గూర్చి పలువురు ప్రసంగించారు.

PHONE : 23663

ROYAL SPORTS

QUALITY SPORTS GOODS AT REASONABLE RATES

A FAMOUS NAME FOR QUALITY

QUALITY IS OUR CHIEF AIM

BUSINESS NOT ONLY FOR PROFIT

BUT ALSO FOR SERVICE SAKE

DARAPANENI BUILDINGS
HOSPITAL ROAD
GUNTUR - 4

Official Dealer
for NIVIA products

రక్తదానం

డా॥ రామారావు, ప్రజావైద్యశాల, విజయవాడ-2.

రక్తాన్ని అందరూ చూసేవుంటారు. అది ఎర్రటి ద్రవపదార్థం. జీర్ణావయవాల నుండి ఆహార పదార్థాలను, శ్వాసకోశము నుండి ఆమ్లజనిని, వినాళ గ్రంధుల నుండి హార్మోనులను శరీరంలోని అన్ని జీవకణములకు రక్తం అందిస్తుంది. జీవకణములలో ఏర్పడు మలిన పదార్థాలను విసర్జనావయవాలకు కూర్చుతుంది. శరీరంలో ప్రవేశించిన రోగక్రిములను నాశనం చేస్తుంది. శరీరోష్ణోగ్రతను క్రమపరుస్తుంది.

రక్తంలో ప్లాస్మా: పసుపుపచ్చని ద్రవపదార్థము ఎర్రకణములు, తెల్లకణములు, (pctelets) వుంటాయి. ప్లాస్మాలో మనం తిను కొన్న ఆహారంలోని మాంసకృత్తులు అమైనో ఆమ్లముల రూపంలోను, పిండి పదార్థాలు గ్లూకోజు రూపంలోను, క్రొవ్వు పదార్థాలు చిన్న బిందువుల (Jatyacds) రూపములోను నుండును. వ్యాధి నిరోధక శక్తికి మూలమైన అనేక పదార్థాలు కూడా ప్లాస్మాలో ఉంటాయి. రక్తం ఎర్రగా ఉండటానికి ఎర్రకణములు కారణం. వీనిలో హీమ్ అనే ఎర్రటి పదార్థం వుంటుంది. ఇది ప్రాణవాయువును జీవకణాలకు అందించటంలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. వాటి జీవితకాలం 120 రోజులు మాత్రం. ఎప్పటికప్పుడు క్రొత్తకణాలు పుడుతు పాతకణాలు నశిస్తూ వుంటాయి. ఎముకల మూలిగలో ఈ ఎర్రకణములు తయారవుతాయి. తెల్లకణాలు శరీరంలో ప్రవేశించిన రోగకారక క్రిములను, మృతకణములను నిర్మూలించటంలోను, తొలగించటంలోను ముఖ్యపాత్ర నిర్వహిస్తాయి. ప్లేటిలెట్సు రక్తంగడ్డ కట్టుటకు సహాయపడును.

రోడ్డు ప్రమాదాలలో బలమైన గాయాలు తగిలినప్పుడు ఎక్కువ రక్తస్రావం జరగటం మనం చూస్తూనేవున్నాం, అలాగే యుద్ధ సమయాలలో, అనేకమందికి గాయాలవల్ల విపరీతమైన రక్తస్రావం జరుగుతుంది. అలాంటివారిని బ్రతికించటానికి రక్తం ఎక్కించటంతప్ప మరోమార్గం కనిపించదు. అనేక జబ్బుల్లో కూడా రక్తం ఎక్కించవలసివస్తుంది. శిశుజననం రక్తస్రావంతో కూడుకున్నదని మీకు తెలుసు. కాన్పు కష్టమైనప్పుడు ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీయవలసివస్తుంది. అప్పుడుకూడా రక్తస్రావం హెచ్చుగానే వుంటుంది. అలాగే అనేక ఆపరేషన్లలో రక్తస్రావం జరుగుతుంది. టి. బి. జబ్బులోను. కాలేయానికి సంబంధించిన జబ్బుల్లోను, కడుపులో పుండు వున్నవారికి వొకోసారి రక్తస్రావం జరుగుతుంది. hemo phille అనే జబ్బువున్నవారిలో రక్తం మామూలుగా గడ్డకట్టదు-చిన్న గాయమైతే ఎన్నిరోజులైనా దాని నుండి రక్తస్రావం జరుగుతూనే వుంటుంది. ఇలాంటి సందర్భాలన్నిటిలోను రక్తం ఎక్కించటం ద్వారానే వీరి ప్రాణాలు కాపాడటం సాధ్యమవుతుంది.

యుద్ధ సమయంలో గాయపడిన వారిని బ్రతికించటం కోసం వేరొకరి రక్తాన్ని ఎక్కించటం 19వ శతాబ్ది చివరలోనే ప్రారంభమైంది. ఈ రక్తం ఎక్కించిన వారిలో కొంతమంది చనిపోవటం జరిగింది. ఇది ఎందువల్ల జరుగుతుందో తెలుసుకునేందుకు హేండ్‌స్టయినర్ అను ఆంగ్లేయ వైద్యుడు కొన్ని పరిశోధనలు జరిపాడు. వేరువేరువ్యక్తులరక్తాన్ని తీసుకొని గాజుస్లైడుమీద కలిపి చూశారు. కొందరి రక్తం కలిపి చూసినప్పుడు అదిమామూలు రక్తంగానే వుండటం మరికొందరి రక్తం కలిపినప్పుడు ఎర్రకణాలన్ని గుంపు గుంపులుగా అంటుకుపోయి విరిగినట్లు కనిపించడం ఆయన గమనించారు. తరువాత పరిశోధనల్లో ఎర్రకణాల గోడంపై యాంటిజన్ అనే పదార్థం వుంటుందని ప్లాస్మాలో యాంటిబాడీస్ ఉంటాయని తెలుసుకున్నారు. ఈ యాంటిజన్ యాంటిబాడీల ఉనికిని బట్టి మానవుల రక్తాన్ని నాలుగు గ్రూపులుగా విభజించారు.

(1) ఎ. యాంటిజన్ వున్నవారు 'ఎ' గ్రూపు. వీరిలో బి యాంటిబాడీస్ వుంటాయి.

(2) బి. యాంటిజన్ వున్నవారు బి. గ్రూపు. వీరిలో యాంటిబాడీస్ వుంటాయి.

(3) ఎ, బి రెండుయాంటిజన్సు వున్నవారు ఎ. బి. గ్రూపు. వీరిలో యాంటిబాడీస్ వుండవు.

(4) ఎ. బి యాంటిజన్లు రెండూ లేనివారు 'ఓ' గ్రూప్పు.— వారిలో ఎ. బి. యాంటిబాడీస్ రెండూ వుంటాయి.

ఎ. యాంటిబాడీస్ వున్న రోగులకు 'ఎ' యాంటిజన్ వున్న రక్తం ఎక్కించినపుడు యాంటిజన్, యాంటిబాడీల ప్రతిక్రియవలన ఎర్రకణాలు నాశనమై రోగికి ప్రమాదం జరుగుతుంది. అలాగే బి. యాంటిబాడీస్ వున్న రోగులకు బి. యాంటిజన్ వున్న రక్తం యివ్వకూడదు. అంటే రోగిలోవున్న యాంటిబాడీస్ ముఖ్యం-యాంటిజన్సుకాదు. దాత రక్తంలో యాంటిజన్సు ముఖ్యం యాంటిబాడీస్ కాదు. అందువల్ల ఏ గ్రూపువారికి ఆ గ్రూపు రక్తం ఇవ్వవచ్చు. దీనికితోడు 'ఓ' గ్రూపు రక్తం అందరికీ సరిపడుతుంది. అంటే 'ఓ' గ్రూపు రక్తంలో యాంటిజన్సు లేవుకాబట్టి ఏ గ్రూపువారికైనా ఇవ్వవచ్చు. ఎ. బి. గ్రూపు రక్తంలో ఎ.బి. యాంటిజన్సు రెండూ వుంటాయికాబట్టి ఎ.బి. గ్రూపువారికి తప్ప మరెవ్వరికీ యివ్వటం సాధ్యంకాదు. అందుకనే ఎ. బి. గ్రూపువారిని గ్రహీతలని, 'ఓ' గ్రూపు వారిని దాతలని పిలుస్తారు.

రక్తాన్ని ఎలా తీస్తారు? ఎలా నిలవచేస్తారు? సరిపడని రక్తం ఎక్కిస్తే ఏమవుతుంది? మొదలయిన వివరాలు పైనెల. [సశేషం]

బిజినాపల్లి శాఖ నూతన కార్యవర్గం.

మహబూబ్‌నగర్ జిల్లా బిజినాపల్లి సమితి శాఖ నూతన కౌన్సిలు సమావేశం 8-8-80 శ్రీ కె. రాంరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ కె. యాదగిరాచార్య గారి పర్యవేక్షణలో యీ క్రింది నూతన కమిటీ ఎన్నికయింది.

అధ్యక్షులు శ్రీ యన్. కొండారెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి శ్రీ యన్ నర్సింహమూర్తి, కార్యదర్శి శ్రీ సాయిరెడ్డి, మరినల్గురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయిరి.



పాఠ్యగ్రంథాల తీరుతెన్నులు

కొత్తసీసాల్లో - పాతసారా

శ్రీ యన్.వి. బసవయ్య
ఉపాధ్యాయుడు, గుంటూరుజిల్లాశాఖ

ఈశ్వరీబాయ్ పటేల్‌కమిటీ సూచనల ప్రకారం 1979-80 నుండి మనరాష్ట్రంలో నూతనపాఠ్యప్రణాళిక అమలులోకి వచ్చింది. విద్యార్థిపై అధికభారాన్ని తగ్గించాలనీ పనితోకూడినవిద్యను అమలు పరచాలనీ ప్రణాళికవేత్తల అభిప్రాయం. ఆ ప్రణాళికలకను గుణంగా పాఠ్యగ్రంథాలుండాలి. వాటిల్లోని విషయం విస్పష్టంగా, శాస్త్రీయంగా, జీవితానికి ఉపయోగించేట్టు ఉండాలి. లాభసాటి వ్యాపారంగా కాకుండా ధరలు విద్యార్థులకు అందుబాటులో ఉండాలి. తల్లిదండ్రులపై మరింతభారం పడకుండా ఉండాలి. ఇవీ ఆ ప్రణాళికాలక్ష్యాలు. వీటికనుగుణంగా పాఠ్యగ్రంథాలు రూపొందించ బడ్డాయా....లేదా అనేది.... ఈవిద్యాసంవత్సరంలో వెలువడిన 3,4,5 తరగతుల పాఠ్యగ్రంథాలను పరిశీలిద్దాం.

మొదట ధరలు తీసుకొందాం. జాతీయంచేయబడిన పుస్తకాల ధరలు అందుబాటులో ఉండాలి. ఒక క్రమపద్ధతిలో ఉండాలి. కాని యీ పుస్తకాలు ఆ విధంగాలేవు. క్రింద యిచ్చిన ధరల్ని, పేజీల్ని పరిశీలిస్తే ఆ విషయం మనకు తేటతెల్లమవుతుంది.

తెలుగు	ధర	పేజీలు
3 వ తరగతి	1-45	66
4 వ ,,	2-30	56
5 వ ,,	1-70	91

చూడండి : 91 పేజీల పుస్తకం వెల రు. 1-70
56 ,, రు. 2-20

91 పేజీలుగల 4 వ తరగతి పరిసరాల విజ్ఞానం వెల రు. 2-95

—ఇలా ఉన్నాయ్ ధరలు. పేజీల్లో ఓ క్రమపద్ధతి లేదు. ధరల్లో ఏ పక్రమపద్ధతీ లేదు. అంతా లాభసాటి వ్యాపారం.

ఇక "పరిసరాల విజ్ఞానం 1, 2" పేరుతో వచ్చిన పాఠ్య గ్రంథాలలోని విషయం పై లక్ష్యాలకనుగుణంగా ఉన్నదో....లేదో పరిశీలిద్దాం.

లోగడ భూగోళం, చరిత్ర, సివిక్స్ విడివిడి పుస్తకాలుగా ఉండేవి. ఆతర్వాత వాటన్నిటినీ కలిపి "సాంఘికశాస్త్రం" పేరుతో ఒక పాఠ్యగ్రంథంగా రూపొందింపబడింది. మళ్ళీ యిప్పుడు అదే విషయాన్ని "పరిసర విజ్ఞానం-1" గా సాంఘికశాస్త్రాన్ని, పరిసర విజ్ఞానం-2"గా సైన్సునూ నూతన నామకరణంచేసి వెలువరించారు.

పరిసర విజ్ఞానము-1 (సాంఘిక విజ్ఞానము)

3వ తరగతి: మతవిశ్వాసాలకు దూరంగా ఉండాలంటూనే ఈపాఠ్యగ్రంథంఅట్టపైన 'శ్రీరాముడు, బుద్ధుడు, క్రీస్తు, మహమ్మద్' బొమ్మలను ముద్రించారు. వీరినీ వారు ప్రవచించిన సిద్ధాంతాలతో అకలి, దారిద్ర్యం, యుద్ధాలు పోయాయా అంటే అవి రానురానూ పెరిగాయి తప్ప మటుమాసిపోలేదు. మత కల్లోలాలూ.... జాతి విభేదాలూ చెలరేగుతూనే వున్నాయి. ఆ గుణపాఠం ఈ పాఠ్య గ్రంథంలో ఎక్కడా లేదు.

ఏడుఖండాల పేర్లను పెద్దదాని నుండి చిన్నదాని వరకు ఒక వరుసలో అవరోహణ క్రమంలో ఉండాలి. కాని రచయిత తన యిష్టప్రకారం వ్రాశారు. (5 పే)

ఇండియా పటంలో మద్రాసును ఆంధ్ర తీరంలో గుర్తించారు. (9 పే)

గ్రామ పంచాయితీని బొమ్మద్వారా నిరూపించుటకు గాను చెట్టుక్రింద సమావేశంగా చిత్రించారు. (42 పే) ఈనాటి పరిస్థితికి ఆ బొమ్మ అనుగుణంగాలేదు.

కొన్ని తాలూకాలూ, కొన్ని బ్లాకులూ కలిపి జిల్లా ఏర్పడుతుంది (49 పే) అని వ్రాశారు. జిల్లాల విభజన, ఆ జిల్లాలో తాలూకాల విభజన రెవెన్యూశాఖ చేస్తుంది. బ్లాకుల పంచాయతీ రాజ్ శాఖ చేస్తుంది. ఈవిషయం గమనించక రచయిత రెంటినీకలిపి కట్టేశాడు.

మహమ్మద్ జీవితం, బోధలు 69 పేజీలో వివరించారు. ఆ పాఠం మొత్తం మీద 'ఇస్లాం మతం' అనే పదమేలేదు. కాని ప్రశ్నలలో ఇస్లాంమతంలోని ముఖ్యసూత్రాలు ఏవి ? ఇస్లాం మత ప్రవక్త, ఇస్లాం పవిత్రగ్రంథం అని వాడిరి. పాఠ్యాంశాలలో 'ఇస్లాం' పదం ఇవ్వకుండా ప్రశ్నలలో ఇవ్వటం విద్యార్థిని తికమక పెట్టడం తప్ప వేరుగాదు.

4 వ తరగతి : 'ఎద్దు' గేదెలను వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారు. (22 పే) దున్నపోతుల్ని వ్యవసాయానికి ఉపయోగిస్తారనీ, గేదె నుండి పాలు లభిస్తాయనీ పసిపిల్లలకు కూడా తెలుసు. ఏది వ్రాసినా చెల్లుతుందనా రచయిత ఉద్దేశం ?

మాంగనీస్ దొరికే ప్రాంతం - 'గరివిడి' అని వ్రాయాలనే ఉద్దేశంతో 34 పే 13 వ ప్రశ్నలో మేచింగ్ టైప్‌గా ఇచ్చారు. కాని పాఠ్యాంశంలో 'విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాలలోనూ, మధ్య ప్రదేశ్‌లోను దొరుకును' అని మాత్రమే ఉంది.

జిల్లా పరిషత్తుల్నిగురించి వ్రాస్తూ '1952 పూర్వం వీనిని 'జిల్లా బోర్డు' అనేవారు అని వ్రాశారు (47పే) అంటే 1952 నుండి జిల్లాపరిషత్తు ఏర్పడినదని అర్థం. కాని ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ రాజ్ చట్టం 1959 నుండి అమలులోకి వచ్చింది. దానికిబట్టేగదా జిల్లాపరిషత్తు లేర్పడినవి ! ఏచట్టం ఎప్పుడు ఏర్పడినదో తెలుసుకోక ఊహించి వ్రాయటం యేం సబబు ?

5 వ తరగతి : బెంటింగ్ కొన్ని దురాచారాలను రూపుమాపటానికి దోహదంచేసి వుండవచ్చు. కాని ఆయన సామ్రాజ్య కాంక్షగల ఒక వర్తకసంఘ ప్రతినిధి. తన రాజ్యాన్ని సుస్థిరం చేయటానికి శాశ్వత పునాదిగా ఇంగ్లీషుభాషను ప్రవేశ పెట్టిన వ్యక్తి. తాజ్‌మహల్‌లాంటి ఒక గొప్పకట్టడాన్ని పగులగొట్టించి, ఆ చలువ రాళ్ళను ఇంగ్లండ్‌కు చేర్చి, అమ్ముకుని లాభాలార్జించాలని ప్రయత్నించిన వ్యక్తి. ఆచరిత్రను పరిగణనలోకి తీసుకోకుండా 'భారత ప్రజల క్షేమానికి పాటుబడిన వ్యక్తి'గా చిత్రించటం అసంగతం.

స్వాతంత్య్రం వచ్చిన తర్వాత చరిత్ర రచనలో వచ్చిన మార్పుల కనుగుణంగా రచనలుండాలిగాని బానిస మనః ప్రవృత్తితో వ్రాయ గూడదు. అంటే రచయిత దృక్పధం మారాలి.

127 వ పేజీలో 'క్రిందివటంలో వార్షికపంచవర్ష ప్రణాళిక లలో అభివృద్ధి కార్యక్రమాలకోసం ప్రభుత్వరంగంలో ఎంతెంత ఖర్చుపెట్టదలచారో సూచింపబడినది.... చూడండి అన్నారు.

ఏమిటిచూపేది .... అక్కడ పటమూలేదు .... ఏమీలేదు. తాను వ్రాసినదానిని కనీసంఒకసారైనా రచయిత చూసుకొనలేదనీ, నిర్లక్ష్యమైఖరితో యీ రచన సాగినదనీ మనం తలంచవచ్చు. ఇక పరిసరవిజ్ఞానం _2 పరిశీలిద్దాం.

పరిసర విజ్ఞానవమం _ 2 (సామాన్య శాస్త్రమం)

సామాన్య శాస్త్రముగా లోగడ చెప్పబడిన అంశములనే పుస్తకం పేరు మార్చి పరిసర విజ్ఞానము—2 అన్నారు. మరల బ్రాకెట్టులో సామాన్యశాస్త్రము అని వ్రాసిరి.
ఈ తికమకలవల్ల సాధించిన ప్రయోజనమేమిటో అర్ధం కాదు.

3 వ తరగతి : 3 వ తరగతికి సంబంధించిన ఇతర పుస్తకాలు పెద్ద సైపు అక్షరాలు వాడిరి. దీనికి చిన్నసైపు వాడిరి. అయినా 125 పేజీల గ్రంధమైనది. పాఠ్యాంశము చివర _ పై చర్చలవల్ల నీవేమి తెల్సుకున్నావు ? అంటూ పాఠ్య సారాంశము ఇచ్చిరి. ఇది ఒక రకమైన క్రొత్తపోకడ. విద్యార్థి అవగాహనకు బాగున్నది. 89 పేజీలో 'జరీ అంటే ఏమిటి ?' అని పాఠం పూర్తి చేశారు. జరీ దారంను దేనితో తయారు చేయుదురో చెప్పియుండ లేదు. 10 పేజీలో జీర్ణకోశం బొమ్మను తారుమారు చేసి తప్పుగా చిత్రించిరి.

4వ తరగతి : 7 వ పేజీలో నాలుక విషయమై ఏమి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థికి వివరించకుండా, రచయితయే విద్యార్థికి ప్రశ్నవేసి పాఠమును ముగించినారు. దీని విషయమై ఉపాధ్యాయుడు మరల నోట్సు చెప్పాలి.

42వ పేజీలో టార్చిలైటు పాఠంలో భాగాలు (2) బేరలు అని వాడిరి గొట్టము అని తెలుగు వాడవచ్చుగదా ? వైర్‌ముక్క అనేబదులు తీగ లేక రాగితీగ ముక్క అని వాడవచ్చుగదా? అవసరమైన చోట కూడా ఇంగ్లీషు పదాలు వాడటం ఫ్యాషన్‌అయి పోయింది.

5వ తరగతి : 2వ పేజీలో 'పుపుస ధమనుల ద్వారా' అని బహువచనము వాడిరి. సిరలు విడివిడిగా వచ్చి గుండెను విడివిడిగా చేరును. కాని గుండెనుండి ధమని ఒకటే బయలుదేరును.

15 16 పేజీలలో అమ్లజని, నత్రజని 1:4 నిష్పత్తి యివ్వడం, గాలిలోని భాగాలు దశాంశభిన్నములలో యివ్వడం ఈ విద్యార్థుల స్థాయికిమించిన విషయము.

39 41 పేజీలలో 'డిసెంట్రీ' (అతిసారము), టి.బి (క్షయ) ఇంగ్లీషు మాటలువాడి బ్రాకెట్లలో తెలుగుమాటలు, కోరింతదగ్గు (హూపింగ్‌కాఫ్) తెలుగుపదమునకు ఇంగ్లీషు అర్ధమును బ్రాకెట్లలో వ్రాయటం హాస్యాస్పదం. డిఫ్తీరియా అనువ్యాధికి తెలుగుపదము వాడ లేను ఎందువలనో? 49 పేజీలో బట్టలకు అప్పుడప్పుడు చిన్నచిన్న 'సిల్వర్ ఫిష్' అనే కీటకాలవల్ల రంధ్రాలు పడుతుంటాయి, 'సిల్వర్ ఫిష్' అంటే తెలుగుపదము దొరకలేదేమో. 'చిమటలు' అనే కీటకాలు అనవచ్చుగదా? రంధ్రాలు పడకుండా వుండాలంటే 'నెప్తలిన్ ఉండలను' (కలరా ఉండలు) ఇంగ్లీషుకు బ్రాకెట్‌లో తెలుగుపదం ? ఈ రచయితనేమనాలి ?

సైకిల్‌భాగాలు అన్నీ ఇంగ్లీషుగా చెప్పిరి. 'యాక్సిల్స్' అనేబదులు 'ఇరుసులు' అని తెలుగు వాడవచ్చుగదా! వీనినిబట్టి రచయిత తన పాఠ్యాంశముమీద కేంద్రీకరించలేదనీ, ఆ తరగతి విద్యార్థిస్థాయిని గమనించలేదని విదితమవుతోంది.

గ్రహాలు_5 త.వ.లి! లో మొదటి పాఠంలో (5) కుజుడు (6) గురుడుగా పేర్కొనిరి. ఈ సామాన్యశాస్త్రంలో 1 వ పాఠంలో (5) అంగారకు (6) బృహస్పతి అని చెప్పిరి. ఒకే తరగతి చదివే విద్యార్థి రెండుసబ్జెక్టులలో రెండురకాలుగా చదవాలి విద్యార్థికి గందరగోళం. ఈ రెండు సబ్జక్టులు ఒకేటీచరు బోధిస్తూవున్నప్పుడు ఉపాధ్యాయునికికూడా అనుమానమే. కుజుడు, అంగారకుడు ఒకటేనా ? గురుడు, బృహస్పతి ఒకటేనా ? విద్యార్థికి తెలియదు మేధావులైన రచయితలే వివరించాలి.

రచయితలు క్రిందితరగతులలో ఏమివ్రాశారో పరిశీలించరు. కనీసం తామువ్రాసే తరగతికి సంబంధించిన రచయితలైనా, ఒక చోట చేరి చర్చించరు. ప్రభుత్వంవారు ఆ అవకాశం కల్పించరు. అందువలన ఎవరికివారే సర్వజ్ఞులుగా భావించి ఇలాంటి గందరగోళాన్ని సృష్టిస్తున్నారు.

కొన్ని కనీస జాగ్రత్తలు తీసుకొని పాఠ్యగ్రంథాలు వ్రాస్తే క్రమపద్ధతి వుంటుంది.

1. విద్యార్థి వయస్సు, అతనికున్న లోకజ్ఞానమును దృష్టిలో నుంచుకోవాలి. (2) రచయితలు తమ పాఠ్యాంశమే ప్రాధాన్యంగా నెంచి తామే విపులంగా సమాచారము ఇవ్వవలెననెడి తలంపుతో పేజీలు పెంచుతున్నారు. ఇతర సబ్జక్టులు కూడా తమలాంటివేననీ, విద్యార్థికి భారం తగ్గించాలని ఆలోచించాలి. ప్రతి సబ్జక్టులో ఎన్ని పేజీలుండాలో ముందుగా నిర్ణయించాలి. (3) రచయితలు తమ రచన ప్రారంభించ ముందే క్రింది తరగతులలో ఏమి వ్రాశారో పరిశీలించి, దాని కనుగుణంగా తమ రచనను అభివృద్ధిచేయాలి. (4) జాతీయ చిహ్నములు, నాయకుల బొమ్మలను చిత్రకారులచే వేయించరాదు. ప్రభుత్వంచే ఆమోదించబడిన చిత్రములనే ముద్రించాలి. లేనిచో చిత్రకారుల ఊహలవల్ల ఆ చిహ్నముల, నాయకుల గౌరవమునకు భంగంకల్గును. దీనివల్ల ప్రభుత్వానికి ఖర్చుగూడా తగ్గును. (5) భూగోళపటములు స్పష్టముగా నుండాలి. (6) పాఠ్య గ్రంథము రచనానంతరం అనుభజ్ఞులైన ఉపాధ్యాయులచే పరిశీలింపజేయాలి. (7) మూఢవిశ్వాసాలకు తావివ్వకుండా శాస్త్రీయదృక్పధం పెంపొందే రచనలుండాలి (8) ప్రతి రచనా దేశభక్తి పెంపొందే విధంగా వుండాలి. (9) వ్యక్తి జీవితాలలో వారి సేవలకు ప్రాధాన్యత యివ్వాలి కుల, మతముల ప్రసక్తి వుండరాదు. (10) ప్రతి రచనా శోషలిస్టు సమాజ నిర్మాణానికనువైన పునాదులు వేసేదిగా వుండాలి ఈ జాగ్రత్తలన్నీ తీసుకొంటేనే సరియైన పాఠ్యగ్రంథం తయారగును.

•••

నిజామాబాద్ జిల్లా, దోమకొండసమితి, జీవిత చందాదార్లు

984 శ్రీ వై. లక్ష్మీనారాయణ బస్వాపూర్ | 1024 శ్రీ యం. వెంకటరెడ్డి బస్వాపూర్ | 1116 శ్రీ డి. రాములు భిక్నూర్ | 1260 శ్రీ కె. రాజయ్య భిక్నూర్





1261 శ్రీ పి. బాలయ్య భిక్నూర్ | 1467 శ్రీ కె. సత్తయ్య బస్వాపూర్ | 1468 శ్రీ యం. కృష్ణయ్య బస్వాపూర్ | 1659 శ్రీ టి. సాంబయ్య భిక్నూర్






1660 శ్రీ ఆర్. సిద్ధయ్య భిక్నూర్ | 1060 చిరంజీవులకు శుభాకాంక్షలతో శ్రీ హెచ్.రాజయ్య, వి.ఆర్ పురం, ఖమ్మంజిల్లా | 1538 చిరంజీవికి శుభాకాంక్షలతో శ్రీ యం.డి.ఇబ్రహీం, వడిగూడెం. | 1627 శ్రీ యస్.ఇ.సి. సుభాస్ బోస్‌బాబు, పెనుమంట్ర, ప. గో






1747 శ్రీ కె కృష్ణ, అనకాపల్లి విశాఖజిల్లా | 1748 శ్రీ ఆర్. సన్యాసినాయుడు అనకాపల్లి, విశాఖజిల్లా | 1749 శ్రీ ఎ. సుధాకరరెడ్డి నాగర్‌కర్నూల్, మ. నగర్ జిల్లా | 1754 శ్రీ జె. రాంరెడ్డి మహాదేవపేట, మ.నగర్ జిల్లా

1752 శ్రీ బి. బాలశౌరి, పెదవడ్లపూడి, గుంటూరుజిల్లా
1753 శ్రీమతి సి. లలితమ్మ, మార్టేరు, వ. గో.
1756 శ్రీ యస్. శేషగిరిరావు, గంగన్నగూడెం, వ గో
1757 ,, కె. డేవియల్ దేవదాస్, ఓజిలిరాచపాలెం, నెల్లూరుజిల్లా
1758 ,, జి. బ్రహ్మయ్య, వనపర్తి, మ.నగర్ జిల్లా
1759 ,, డి. నర్సింహరెడ్డి, కొప్పునూర్, ,,
1760 ,, ఆర్. సీతారామయ్య, కొపుగల్, నల్గొండజిల్లా
1761 ,, సి.హెచ్.వి. సుబ్బయ్య, ఒంగోలు, ప్రకాశంజిల్లా
1762 ,, సి. లక్ష్మీపతి. ఇరగరాజపల్లె, అనంతపూర్ జిల్లా
1763 ,, డి. నర్సింహులు, తలమర్ల ,,
1764 ,, ప్రిన్సిపాల్, భగవద్గీత విద్యానిలయం, వరంగల్
1765 ,, ప్రిన్సిపాల్, రుద్రమాంబా యు. పి. స్కూలు, వరంగల్
1766 ,, బి. రాజేశ్వరరావు, వడిగూడెం, నల్గొండజిల్లా
1767 ,, కె. రంగకుమారి, కొల్లూరు, గుంటూరుజిల్లా
1768 ,, యి. రాధాకృష్ణమూర్తి ,, ,,
1769 ,, ఎ. వైకుంఠరావు, జగన్నాధపురం, వ.గో
1770 ,, సి.హెచ్. శ్యాంబాబు, ప్రత్తిపాడు, వ.గో
1773 ,, యస్. కొండయ్య, పట్టపుపాలెం, ప్రకాశజిల్లా
1774 ,, జి. వెంకటరత్నం, విజయవాడ, కష్ణాజిల్లా
1775 ,, జి.దేవదానం, బర్రంకుల, కృష్ణాజిల్లా
1776 ,, వై. మోహనరావు, నాగాయలంక, ,,
1777 ,, వి.వి రాఘవయ్య, నరసింహాపురం, ,,
1778 ,, పి.వి.యల్. నరసింహారావు, మహిమలూరు, నెల్లూరుజిల్లా
1779 ,, సి.హెచ్. నారాయణ, గండవరం, ,,
1780 ,, కె. గంగాధరాచార్యులు, పల్లిపాలెం, ప.గో
1781 ,, పి. శేషగిరిరావు, కొవ్వూరు, వ.గో
1782 ,, వి. సత్యనారాయణ, కొత్తపేవికోన, తూ.గో
1783 ,, కె. సూర్యనారాయణ, గుత్తెనదీవి. తూ.గో
1784 ,, బి. మోహనరావు, చొక్కనపల్లి, ఖమ్మంజిల్లా
1785 ,, కె. గాల్ రెడ్డి, దోమకొండ, నిజామాబాద్ జిల్లా
1786 ,, యస్. జోగాచార్యులు, బేతపూడి, వ.గో
1787 ,, పి. జగన్నాధాచార్యులు, లింగంపర్తి, తూ గో
1788 ,, సి.హెచ్.వి ప్రసాదరావు, ఏలేశ్వరం, తూ.గో
1789 ,, యం. పాపిరెడ్డి, మేడ్చల్, మెదక్ జిల్లా
1790 ,, జి. లక్ష్మయ్య, గూడూరు, నెల్లూరుజిల్లా
1791 ,, యస్. సుందరరాజ్, చింతవరం, ,,
1792 ,, యస్ శ్రీనివాసులు, యల్ కంద్రిగ ,,
1793 ,, కె. మంజువాణి, కోట, ,,
1794 ,, యల్, యేలియా, పెంటపాడు, ,,
1795 ,, యస్. పద్మమ్మ, వాకాడు, ,,
1796 ,, యస్. జాన్, విద్యానగర్, ,,
1797 ,, సి.హెచ్. వరదరాజులు, సిద్దిగుంటపాలెం, ,,
1798 ,, కె.వి రమణయ్య, బూదవం, ,,
1799 ., చింతగోపాలరెడ్డి, కొత్తగుంట, ,,
1800 ,, యస్. మస్తాన్ వలి, అలకూరపాడు, ప్రకాశంజిల్లా
1801 ,, కె. వెంకటపతి, శ్రీరాంపురం, చిత్తూరుజిల్లా
1802 ,, కె. కృష్ణయ్య, నాగసముద్రము, అనంతపూర్ జిల్లా
1803 ,, వి. అదినారాయణరెడ్డి, చెన్నెకొత్తపల్లి, ,,
1804 ,, యస్. ముకుందరావు, బోలెపల్లి, ,,
1805 ,, యం. అబ్బయ్య, గండేపల్లి, తూ.గో జిల్లా
1806 ,, యం.యస్. నాగభూషణరావు, బుక్కపట్నం,
అనంతపూర్ జిల్లా
1807 ,, యం.కె. పాండురంగారావు, మేడాపురం, ,,
1808 ,, డి. నబీ రసూల్, బుక్కపట్నం, ,,
1809 ,, బి. స్వామిరెడ్డి, తూముకుంట, మ. నగర్ జిల్లా
1810 శ్రీ వి. నారాయణస్వామి, తూముకుంట, మ. నగర్ జిల్లా
1811 శ్రీ యం. నారాయణ, పీసనగండ్ల, మ. నగర్ జిల్లా
1812 ,, యం కృష్ణమనాయుడు, వరిగపల్లె, చిత్తూరుజిల్లా
1813 శ్రీఐ.వి.వి. గోపాలాచార్యులు, గంగుబూడి, విజయనగరంజిల్లా
1814 ,, జి. ప్రసాద్, తగరవలస ,,
1815 ,, యం. వెంకట్రామయ్య, తాడేపల్లిగూడెం, వ. గో.
1816 ,, బత్తిని చంద్రయ్య, వరంగల్
1817 ,, బి. నరసింహారెడ్డి, వడిగూడెం, నల్గొండ జిల్లా
1818 ,, జె. జేసుదయమ్మ, యేనుగువానిలంక, ప.గో.

1755 చిరంజీవికి ఆశీస్సులతో
శ్రీ జి. వేణుగోపాల్ నాయుడు

1771 శ్రీ టి. శ్రీనివాసస్వామి
నెల్లికుదురు, వరంగల్ జిల్లా

1772 శ్రీ యం. నర్సింహాచారి
జయ్యారం, వరంగల్ జిల్లా

1456 శ్రీ సి హెచ్. మునిచంద్రయ్య
సిద్దిగుంటపాలెం, నెల్లూరుజిల్లా

VISIT ONCE ! QUALITY HOUSE !

To our valued customers for their kind patronage

With the Best Compliments of:

PHONE : 211:7 P.P.

SIVA SPORTS

BRODIEPET, MAIN ROAD, GUNTUR - 522 002

IN PAYS TO PLAY — RESTRINGING A SPECIALITY

(16 వ పేజీ తరువాయి)

నియమింపబడిన పాఠశాల అజమాయిషీ నిర్వహణాధికారులు వారి నియామక కాలంకంటె ఎక్కువకాలం పనిచేసిన వారున్నారు. వారి పనిభారం తగ్గించడానికిగాను యితర శాఖలనుండి ముఖ్యంగా కళాశాలల ఉపాధ్యాయుల నుండి ఆ ఉద్యోగులను నియమించడం జరిగింది.

భవనాలకు గ్రాంట్లు

ఈ రంగంలో మా ప్రభుత్వం తీసికొన్న చర్యలు ప్రశంసనీయంగా వున్నవని చెప్పగలం. సెకండరీ పాఠశాలల నిర్మాణానికి విస్తరణకు మరమ్మతులకు నిధులను కేటాయించడానికి క్రమబద్ధమైన విధానం యింతకుముందు లేదు. వార్షిక బడ్జెట్‌లో వీటి ప్రస్తావనే వుండేదికాదు. గత 3 సంవత్సరములలో వీటికి క్రమబద్ధంగా నిధులను సమకూర్చడమేగాక పాఠశాలల అవసరాలను సేకరించి విద్యా డైరెక్టరుకు నివేదించడానికి జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయబడినవి. ఈ కమిటీకి జిల్లా న్యాయాధికారి ఛైర్మన్‌గా వుంటాడు. పాఠశాలల డిప్యూటీ యిన్‌స్పెక్టరు (సెక్రటరీ.) జిల్లాపరిషత్ ఆధికారి ఒక సభ్యుడు. మరొక సభ్యుణ్ణి ప్రభుత్వం నియమిస్తుంది. గుర్తింపు పొందవలసిన పాఠశాలలను డిప్యూటీ యిన్‌స్పెక్టరు యితరులు పరిశీలించి డైరెక్టరుకు నివేదిస్తారు. ప్రవేశపెట్టబడిన పద్ధతులలోని ఔచితిని యింతవరకు ఎవరూ ప్రశ్నించలేదు. కాబట్టి క్రమబద్ధమైన విధానాలకుకట్టుబడిన బాధ్యతాయుతమైన ఏ సంఘమైనా మేము పార్టీ ప్రయోజనాలాసించి చేస్తున్నామనడం అర్థరహితమే అవుతుంది. ఇంకా మీరు ప్రస్తావించిన అసిస్టెంటు హెడ్మాస్టర్లకు అలవెన్సు వగైరాలు పరిశీలనలో వున్నాయి.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం విద్యాభివృద్ధి ప్రోత్సాహకరంగా వుండేందుకు నిధులను సమకూర్చడమేగాక ప్రజలలో ఉపాధ్యాయులలో విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి ప్రజాస్వామ్య విలువల ఎడల గౌరవాన్ని పెంచేందుకు కృషిచేస్తున్నది. ఇంకా ఎక్కువమంది బాలబాలికలకు విద్యావకాశాలు కల్పించడం మాధ్యేయం. మాప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఉపాధ్యాయుల ఆర్థిక స్థితిగతులు పెంచడం కూడా చాలా అవసరమే. అది గుర్తించి వారి సమస్యలను వారు ప్రస్తావించకముందే కొన్నిటిని పరిష్కరించడం జరిగింది. ఆలాగని ఉపాధ్యాయులకు యిక్కడేమీ సమస్యలు లేవని నేననడంలేదు. మిగిలివున్న సమస్యలను కూడా త్వరలో పరిష్కరించడానికి కృషి జరుగుతుంది. కాని మీ వినతిపత్రంలో పేర్కొన్న విధంగా వాటిని రాజకీయప్రయోజనాల సాధనకొరకుగాని ప్రజాస్వామ్య విరుద్ధంగాగాని చూడటం లేదు.

చర్చలకు పరస్పరాభిప్రాయాలకు వ్యక్తీకరించుకొవడానికి మాద్వారా లెప్పుడూ తెరచే వుంటాయి. మీ మిత్రులను మాతో చర్చించమని ప్రోత్సహించండి. అభివృద్ధికరమైన ప్రజాస్వామ్య ప్రభుత్వవిధానాలకు భిన్నంగా వున్న అంశాలేమైనా వుంటే తెలియజేయండి. సెకండరీవిద్య ఉపాధ్యాయుల స్థితిగతుల అభివృద్ధికొరకై మీ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అవి మాభవిష్యత్ప్రణాళికను రూపొందించుకోటానికి దోహదపడుతుందని ఆశిస్తా.

ఇట్లు
మీ
పార్థదే

కలకత్తా
14-8-1980

చెన్నుపాటి భవననిధి

లోగడ ప్రకటించింది.	1,04,776-71
కుమారి పి. సామణి, వేదవతి ని ఆర్.పురం ఖమ్మం	58-00
శ్రీ బి. లాతయ్య పసర్లపాడు తూ. గో.	5-00
శ్రీ డి.యల్.కె.యస్. మూర్తి, ఉండి, ప. గో.	116-00
శ్రీమతి యస్. లలితకుమారి కాకినాడ మహిళా పోలిటెక్నిక్ కాలేజి తూ. గో.	100-00
శ్రీ శోభిల వినయబాబు చాగంటిపాడు, కృష్ణా తండ్రి శ్రీ నాగేశ్వరరావు జ్ఞాపకార్థం	116-00
మొత్తం	1,05,171-71



శ్రీ పి. లోకనాథం, వరంగల్

వీరు మనపత్రిక కార్టూనిస్టుగా పాఠకులకు సుపరిచితులు. వీరికి 1980 రాష్ట్రస్థాయి చిత్రకళా ప్రదర్శనలో అత్యుత్తమ బహుమతి లభించింది. వరంగల్ చిత్రకళా నికేతన్, వెల్లటూరు వారు జూలైలో నిర్వహించిన దక్షిణప్రాంతీయ చిత్రకళా పోటీలో అవార్డుకూడా లభించింది. వీరికి మా అభినందనలు.

వనపర్తి సమితిలో దళారీల బెడద

సమితిలోని పే సెంటరులో కొందరు దళారీలు, సమితి యల్.డి.సి.లు లంచాలు వసూలుచేస్తూ ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారని వారి అవినీతిని ఉపాధ్యాయవర్గం ఎదుర్కోవాలని యు.టి.యఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీ జి. స్వామిరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

లీవు ట్రావెల్ కన్సెషన్ అన్ని మేనేజిమెంట్లలోని టీచర్లకు వర్తింపజేయాలి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సబ్ కమిటీ డిమాండ్



రెండు సంవత్సరముల కొకసారి ఉపాధ్యాయులు కుటుంబ ముతో సహా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా యాత్రలు చేసే సదుపాయం పూర్వం ప్రభుత్వ టీచర్లకు మాత్రమే ఉండేది, దానిని మేనేజిమెంట్లలో ఉపాధ్యాయేతర సిబ్బందికి కూడా ఆ తర్వాత వర్తింపచేశారు, మెమో నెం. 3659/యస్-2/80-2, తేది 1-10-80 ఉత్తర్వుద్వారా ఈనెలలో మునిసిపల్ టీచర్లకు కూడా దానిని అన్వయించటం జరిగింది, ఇక మిగిలిన జిల్లాపరిషత్, ఎయిడెడ్ టీచర్లకు కూడా వెంటనే దానిని వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సబ్ కమిటీ విజయవాడ చెన్నుపాటిభవన్‌లో శ్రీ డి. రామిరెడ్డిగారి అధ్యక్షతన అక్టోబరు 9వ సమావేశమై తీర్మానించింది.

శ్రీ ఎ. వెంకస్వామి సంఘ కార్యక్రమాల నివేదిక ప్రవేశ పెట్టారు. ఫ్యాప్టో అధ్వర్యాన ఎయిడెడ్ టీచర్ల డైరెక్ట్ పేమెంటు సమస్యపై చేయబోయే ధర్నా కార్యక్రమాలు, సంఘ నిర్మాణం ఆ నివేదికలో వివరించారు.

శ్రీయుతులు కె. తిరుపాలు, డి. రామిరెడ్డి, యస్, శీతారామాచారి, జి. లక్ష్మయ్య, యం నరహరి, యస్.ఆర్. పోలిశెట్టి, పి. వి. సుబ్బరాజు, టి. అంజిరెడ్డి, యం. వెంకటరత్నం (ఎడిటర్) చర్చల్లో పాల్గొని తగు సూచనలు చేసిన పిదప నివేదిక ఆమోదింపబడింది.

అగ్రిమెంటుతో నిమిత్తంలేకుండా ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని, ఫ్యాప్టో అధ్వర్యాన అక్టోబరు 24నుండి వారం రోజులపాటు జరుగబోవు రిలే నిరాహారదీక్షలో ఉపాధ్యాయ వర్గం పాల్గొని పోరాట కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

వివిధ సమస్యలపై అనేక తీర్మానాలు ఆమోదించిన పిదప అన్నికాల్యం పెయిన్ల దిగ్విజయానికి తగు కార్యక్రమం తీసుకొన్నారు.

సమావేశం ఆమోదించిన తీర్మానములు

1. శ్రీకాకుళం జిల్లాలో వంశధార మరియు ఇతర నదులు పొంగి మృత్యువాత బడినవారికి సమావేశం శ్రద్ధాంజలి ఘటిస్తున్నది. కొంపలు కూలి, పశువులు, పంటలు కోల్పోయి నష్టపడిన ప్రజానీకాన్ని వెంటనే ఆదుకోవాలని; ఉపాధ్యాయులకు 2 నెలల జీతం అడ్వాన్సుగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమేండ్ చేస్తున్నది.

2. కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 1980 అక్టోబరు నుండి యిచ్చిన డి.ఎ. వాయిదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అమలు జరుపాలి.

3. పాఠశాలలలోగల వేకెన్సీ, సెక్షన్ పోస్టులు ఆరు వేలు వెంటనే నింపాలి. ఇటీవల వచ్చిన బి. ఇ. డి; అప్‌గ్రేడు జి. ఓ. ప్రకారం రద్దు కామన్న 3170 సెకండరీగ్రేడు పోస్టులు తిరిగి కల్పించాలి. సదరు అప్‌గ్రేడు ఉత్తర్వు వలన కొందరికి ఆర్థిక నష్టము, రికవరీలు జరిగే ప్రమాదమున్నది. ఎవరికి ఏ విధమైన నష్టములు జరుగని విధంగా అమలు జరిపించకోరుచున్నాము.

4. అన్ని మేనేజిమెంట్లలోని ఉపాధ్యాయులకు లీవుట్రావెల్ కన్సెషన్‌లు వర్తించునట్లు ఉత్తర్వులు ఇప్పించకోరుచున్నాము.

5. విద్యాకన్సెషనులకు అందరు ఉపాధ్యాయులకు 12 వేల ఆదాయపరిమితి కల్గించ కోరుచున్నాము.

6. గ్రామప్రాంతాలలో పనిచేయు ఉపాధ్యాయులకు కూడా యింటిఅద్దె యివ్వాలని, తమిళనాడు పద్ధతి ప్రకారం కార్పొరేషన్ 32 కి.మీ. వరకును, స్పెషల్ గ్రేడు మునిసిపాలిటీలకు 16 కి.మీ. వరకునూ, మిగతా వాటికి 8 కి మీ. వరకునూ ఇంటిఅద్దె సౌకర్యం కల్పించకోరుతున్నాం.

7. ఇంటర్‌మీడియట్ పరీక్ష ఫలితాల ప్రకటనలో అనేక అవకతవకలు జరిగాయి. కొందరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకొనడం, కొందరు కాలేజీలలో చేరే అవకాశాలను కోల్పోవడం జరిగింది. చనిపోయినవారికి నష్టపరిహారం చెల్లించి, మిగిలిన అందరకి అదనపు సెక్షనులు తెరచి కాలేజీలలో చేరే అవకాశం కల్పించి, బోర్డుపై పూర్తి దర్యాప్తు చేయించకోరుచున్నాము.

8. ప్రభుత్వ బి ఇ.డి. ఉపాధ్యాయుల సెలెక్షన్‌గ్రేడ్ పోస్టులను నిర్ణయించునప్పుడు 1958 తరువాత జిల్లాపరిషత్‌లో పనిచేయు బి.ఇ.డి. ప్రమోషన్ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు పోస్టులను కూడా లెక్కలోనికి తీసుకోవాలి.

9. అన్‌ట్రయిండ్ టీచర్సుకు, ట్రయినింగ్ అవకాశాలు కల్పించేవరకు సర్వీసులో కొనసాగించాలి.

10. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు 30 రోజులవరకు పాఠశాలలో సిబ్బందికి శలవు శాంక్షన్‌చేసే అవకాశం యివ్వాలి.

11. వాలంటరీ రిటయిరుమెంటువారికి పెన్షన్ కమ్యుటేషన్ సౌకర్యం వర్తించుటకు ఉత్తర్వులు యివ్వాలని కోరుతున్నాము.

12. అన్ని కేడర్ల సెలక్షన్ గ్రేడ్ వేకెన్సీలు నింపుటకు వెంటనే ఉత్తర్వులు యివ్వాలని కోరుతున్నాము.

13. గవర్నమెంటు పాఠసాలలో పనిచేయు ఉపాధ్యాయులు 10, 15 సం. లు సర్వీసువున్నా యిప్పటివరకు రెగ్యులరైజేషనులు జరుగలేదు. వెంటనే అందుకు తగుచర్యలు గైకొనాలి.

14. గుంటూరు మరికొన్ని జిల్లాలలో బాల్వాడీ టీచర్లకు 30 నెలలుగా జీతాలులేవు. వెంటనే వారికి జీతాలు చెల్లింపుకు తగు చర్యలు గైకొనాలని కోరుతున్నాము.

కరీంనగర్: ఫేప్టో ఆధ్వర్యాన జరిగిన ధర్నాలో దాదాపు వందమంది పాల్గొన్నారు. అందు సగంమంది యు.టి.యఫ్. పక్షాన పాల్గొని ధర్నాను దిగ్విజయం చేశారు.

రాజధానిలో రాయబారాలు

అక్టోబరు 15, 16 తేదీలలో రాష్ట్రశాఖ పక్షాన వివిధ సమస్యలపై హైదరాబాదులో రాయబారాలు జరిపారు.

పాఠశాల విద్యాడైరెక్టర్: శ్రీయుతులు ఎం. రాయన్న, యం. వీరయ్య, పి. శాంతకుమారి సస్పెన్షన్లు రివకేట్ చేశారు. శాంతకుమారిగారి బి.యిడి కాలేజీ లీవింగ్ సర్టిఫికెట్ పంపిన వెంటనే ఒరిజినల్స్ అన్నీ పంపుతామన్నారు. మిగిలినవారి సమస్యలపై సత్వరచర్యలు తీసుకుంటా మన్నారు.

పంచాయత్‌రాజ్ : యల్.టి సి. ఆర్డరులో 'పంచాయత్ రాజ్ ఎంప్లాయీస్' కు కూడా వర్తిస్తుందని ఇదివరకే ఆర్డరిచ్చామనీ, టీచర్లకు కూడా అది వర్తిస్తుందనీ అయినా రివకెంట్ చేశారు గాన క్లారిఫికేషన్ ఇస్తామన్నారు.

సచివాలయం : అదనంగా వేయి హిందీ పండితుల పోస్టులు శాంక్షన్ అయ్యాయనీ, ఫైనాన్స్ శాఖ ఆమోదించగానే వాటిని విడుదల చేస్తామని అన్నారు హెచ్ ఆర్.ఎ. పెరిఫెరీ టు పెరిఫెరీ యివ్వటానికి అంగీకరించారు. దానితో పాటు 4 శాతం హెచ్ ఆర్.ఎ. ఇచ్చే మునిసిపాలిటీలకు, 5 కి. మీ. పరిధిలో వున్న వారికి కూడా దీన్ని ఇస్తామన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మార్చి 80 నుండి కంటిన్యుయేషన్ ఆర్డర్లు ఇచ్చినవారికి ఎరియర్లు చెల్లించటానికి గ్రాంటు రిలీజ్ చేశామన్నారు. వాలంటరీగా రిటైర్ అయ్యేవాళ్ళకు పెన్షన్ కమ్యుటేషన్ వర్తింపజేయటానికి, ప్రభుత్వేతర పాఠశాలల్లో పనిచేసే స్కౌటు టీచర్లకు అలవెన్సు ఇచ్చేదానికి అంగీకరించారు. జూనియర్ కాలేజీలలో పనిచేసే హైస్కూలు టీచర్లకు ఫైనల్ ఎబ్జార్ప్షన్‌తో నిమిత్తం లేకుండా యల్. టి సి. వర్తించేట్టు పరిశీలించి త్వరలో ఆర్డర్లు ఇస్తామన్నారు. ఎయిడెడ్ టీచర్ల పేఫిక్సేషన్ ఎరియర్లు చెల్లించటానికి డి.ఇ ఒ. లను బడ్జెట్ తయారుచేసి పంపమన్నామనీ, అవిరాగానే ఎరియర్లుచెల్లిస్తామన్నారు.

పరీక్షల కమీషనర్ : టి. యస్. యల్. సి లో ఫెయిలయిన వారికి మరో ఛాన్సు ఇవ్వాలని రిప్రజెంట్ చేశారు. పరిశీలించి అవకాశం కల్పిస్తామన్నారు.

ఇతర విషయాలు : తెలంగాణా నుండి వచ్చిన టీచర్ల సర్వీసుకు సంబంధించిన సమస్యలపై గుంటూరు టీచర్లు ట్రిబ్యునల్‌లో దాఖలు చేసిన కేసు తీర్పు యీ నెలాఖరుకు వస్తుంది. ప్రకాశంజిల్లా కేసు విచారణ పూర్తిగా లేదు.

ఉలవపాడు సమితిశాఖ : 28-9-80న శ్రీ యస్. యల్. కాంతారావు, అధ్యక్షతన సబ్‌కమిటీ సమావేశం జరిగింది. ప్రధానకార్యదర్శి శ్రీ మక్కెన కోటయ్య ప్రవేశపెట్టిన కార్యకలాపాల నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. పత్రికా సమ్మేళనం బాధ్యతలు పంచుకోబడినవి. పిదప సమితిమహాసభలు డిశంబరులో జరపాలని, సభ్యత్వసేకరణకు కృషిచేయాలని, ఎట్టిషరతులు లేకుండా ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని తీర్మానాలు ఆమోదించారు.

మధిర సమితి : 79-80 సంవత్సరానికి ఖమ్మం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ బహుమతి మధిర కేంద్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. హనుమంతరావుగారికి లభించింది.

యు.టి.యఫ్. వరంగల్ జిల్లా అడ్‌హాక్ కమిటీలు

యు. టి. యఫ్. వరంగల్ జిల్లాశాఖ గత సంవత్సరం కౌన్సిలర్లు సమితి, పట్టణశాఖల అధ్యక్ష, కార్యదర్శుల విస్తృత సమావేశం హనుమకొండ మర్కజీ హైస్కూలునందు 26-10-80న శ్రీ డి. రామిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు ఎ వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, జి. లక్ష్మయ్యగారలు కూడా సమావేశమునకు హాజరయిరి. జిల్లా నలుమూలల నుండి నందమంది వరకు ప్రతినిధులు పాల్గొనిరి.

శ్రీ డి. రామిరెడ్డిగారు జిల్లాయందలి ఉద్యమ నిర్మాణ విషయాలపై వివరమైన రిపోర్టు యిచ్చిరి. దానిపై చర్చలో శ్రీయుతులు చక్రపాణి, మల్లయ్య, రామస్వామి సోమయ్య, కనకయ్య, నరసింహారెడ్డి శౌరయ్య, సుదర్శనం, లక్ష్మీనారాయణ, అజ్గాలి, అమృతాచారి, ఏసురత్నం, వేదాచారి, భద్రయ్య, రాఘవరావు, కృష్ణమూర్తి, శంకరరావు, ఆగయ్య, మధుసూదనరావు, కాంతారావు, లక్ష్మయ్య, నాగభూషణం, ఎ. చక్రపాణి సూర్యనారాయణగారలు పాల్గొనిరి. జిల్లా ఉద్యమంలో వున్న విభేదాలు, ముఠాలు తొలగించి నిర్మాణం సరిచేయాలని కోరిరి.

చర్చలకు శ్రీయుతులు డి. రామిరెడ్డి, ఎ. వెంకటస్వామి గారలు జవాబులు ఇచ్చిరి. అనంతరం అందరి అభిప్రాయాలు సేకరించి జిల్లా, సమితి, పట్టణాలకు ఈ క్రిందివారితో అడ్‌హాక్ బాడీని రాష్ట్ర సంఘ పక్షమున ప్రతిపాదించగా సభ హర్షధ్వానాలతో ఆమోదించింది.

జిల్లా అడ్‌హాక్ కమిటీ

శ్రీ యం. సుదర్శనం (కన్వీనరు), శ్రీ జె. కనకయ్య, శ్రీ వై. జి. శౌరయ్య, శ్రీ జి. భద్రయ్య, శ్రీ టి. కృష్ణమూర్తి.

సమితి, పట్టణ కన్వీనర్లు

శ్రీ ఆర్. నారాయణరెడ్డి(నర్సంపేట), శ్రీ టి. వెంకటేశ్వరరాజు (ములుగు), శ్రీ యం. బలయ్య (హనుమకొండ) శ్రీ బి. రాజమల్లు (ఘనపురం), శ్రీ పి. యాకయ్య (కొడకండ్ల), శ్రీ పి. చంద్రమౌళి (మహబూబాబాద్), శ్రీ ఎ యల్. కాంతారావు (వరంగల్), శ్రీ యస్ భద్రయ్య (వర్ధన్నపేట), శ్రీ డి ఉత్తరయ్య (జనగాం), శ్రీ యన్. చక్రపాణి (పరకాల), శ్రీ యం. వి. వసంతకుమార్ (హనుమకొండ సిటీ), శ్రీ వై. వేదాచారి (మరిపెడ), శ్రీ పి. లక్ష్మీనారాయణ (గూడూరు)

పై కమిటీకి శ్రీ మైనేని వెంకటరత్నంగారు అభినందనలు తెలియజేసిరి. శ్రీ యం. సుదర్శనం వందన సమర్పణ చేసిరి.

మార్కాపురం : ప్రకాశం జిల్లా 2-10-80 న మార్కాపురంలో మార్కాపురం, తర్లపాడు సమితి శాఖల కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. 380 మందికిపైగా కార్యకర్తలు దానికి హాజరయ్యారు. సభకు స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించి యు.టి.యఫ్. నిర్మాణాత్మక కృషిని అభినందించారు. శ్రీ కె. బాలకోటయ్య, శ్రీడి. రామిరెడ్డిగార్లు సమావేశంలో పాల్గొని సందేశాలిచ్చారు. ఉభయ సమితుల కార్యకలాపాల నివేదికలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి. మార్కాపురం సమితికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీయం.సి.హెచ్. వెంకటరెడ్డి, యి. వెంకటరెడ్డిగార్లు ఎన్నికయ్యారు.

సామర్లకోట బి.డి.ఓ. ఘెరావో

సామర్లకోట సమితిలో ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కారంకోసం, బి డి ఓ. ఉపాధ్యాయులహక్కులను హరిస్తూయిచ్చిన ఉగ్లక్ సర్క్యులర్సును రద్దుచేయాలని కోరుతూ 5-11-80 తే॥ సుమారు 150మంది ఉపాధ్యాయులు సమితి ఆఫీసు వద్ద ధర్నాచేశారు. ఆఫీసులో వుండకుండా కాకినాడకు వెళుతున్న బి డి.ఓ.ను ఉపాధ్యాయులు అడ్డగించి ఘెరావో చేశారు. జీపును కదలనీయనందున బి.డి.ఓ. కాలినడకను వెళ్ళవలసి వచ్చింది. సాయంత్రం 3 గం॥ నుండి 4 గం॥ వరకు ఆఫీసు సిబ్బందిని ఘెరావోచేసి పనికిఆటంకం కలిగించారు. నవంబరు నెలాఖరుకు సమస్యలు పరిష్కారం చేయకపోతే డిశంబరు 1 నుండి నిరాహార దీక్షలు చేయగలమని నోటీసుయిచ్చారు. ధర్నాశిబిరాన్ని జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు ప్రారంభించారు. జిల్లాలోని అన్నిశాఖలనుండి ఉపాధ్యాయ ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షేమ నిధి పేరంతో బలవంతపు వసూళ్లకు యు. టి. యఫ్. నిరసన

తూర్పు గోదావరి జిల్లాపరిషత్ యాజమాన్యంలో పనిచేయుచున్న హైస్కూళ్ళ ఉపాధ్యాయుల సెప్టెంబరు నెల జీతములనుండి ఉపాధ్యాయుల అనుమతి లేకుండగానే బలవంతముగా ప్రతి ఉపాధ్యాయునివద్ద 5 రూపాయలు చొప్పున జీతపు బిల్లులలో మినహాయించుకొని మిగిలిన సొమ్ము యిచ్చారు. ఇదేమిటంటే సంక్షేమ నిధికి మినహాయించుకున్నారని ప్రధానోపాధ్యాయులు చెప్తున్నారు.

ఉపాధ్యాయుల అనుమతి లేకుండా బలవంతముగ 5 రూ॥ చొప్పున జీతపు బిల్లులలో మినహాయించిన జిల్లాపరిషత్ అధికారుల చర్యలను ఖండిస్తూ, మినహాయించిన మొత్తాలను తిరిగి ఉపాధ్యాయులకు చెల్లించాలని యు. టి. యఫ్. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణరాజు కోరుతున్నారు.

వివిధ శాఖల సమావేశాలు

6500 సభ్యత్వంచేర్పించుటకు తూ.గో.జిల్లా కార్యవర్గం దీక్ష

యు.టి.యఫ్ తూర్పుగోదావరిజిల్లా కార్యవర్గ విస్తృత సమావేశం 28-9-80 తేదీ ఆదివారం కాకినాడ క్లాస్ 4 ఎంప్లాయీస్ హోమ్‌నందు శ్రీ బి ముత్తారావు అధ్యక్షతన జరిగింది. ప్రత్యేకాహ్వానితులతోసహా 60 మంది హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కె నారాయణరావుగారు హాజరై రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయాలు, ఫేప్టో పోరాట కార్యక్రమాల ఆవశ్యకత వివరించారు. ప్రధానకార్యదర్శి శ్రీ వి సూర్యనారాయణరాజు జిల్లాశాఖ కార్యకలాపాల సమీక్ష, భవిష్యత్ కార్యక్రమం వివరించారు. 25 మంది కార్యకర్తలు చర్చలలో పాల్గొని అనేక నిర్మాణాత్మక సూచనలు చేశారు. 81 వ సంవత్సరంలో 6,500 సభ్యత్వం చేర్పించుటకు కోటాలు తీసుకున్నారు. జిల్లాలో ఇప్పటికి వసూలుచేసిన 12 వేలు జనరల్ ఫండుగాక అక్టోబరు, నవంబరు నెలలలో మరో 10 వేలు వసూలుచేయుటకు కార్యక్రమం చేపట్టారు.

రివెన్యూ డిపార్టుమెంటు నుండి వచ్చు ఓటరు లిస్టులు తయారు మొదలగు అన్నిబాపతుల ఎన్యూమరేషన్‌లు తిరస్కరించి మేనేజిమెంటు ద్వారా వచ్చు పనులు మాత్రమే చేపట్టాలని జిల్లాలోని ఉపాధ్యాయులను కోరుతూ తీర్మానించారు. మేనేజిమెంటుల ద్వారానే బాధ్యతలు అప్పగించాలని జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానించారు. తొలుత శ్రీకాకుళంజిల్లా వరదలలో మరణించినవారికి జోహార్లర్పిస్తూ వారి కుటుంబాలకు సానుభూతిని తెల్పుతూ తీర్మానించారు.

తాళ్ళరేవు సమితిశాఖ విజయం

22-9-80 న మందేరు రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీ కె ఏసుదాసు సమితినుండి తనకు రావలసిన 7 నెలల 16 రోజుల జీతం కొరకు చేయతలపెట్టిన ఆమరణ నిరాహారదీక్ష బలపరుస్తూ విజయానికి కృషిచేసింది. 23 వ తేదీరాత్రి జీతం చెక్కురూపంలో ఇవ్వటం జరిగింది. జిల్లా శాఖ పక్షాన సర్వశ్రీ వి. సూర్యనారాయణరాజు, జి. చిట్టెయ్య సమితిశాఖ పక్షాన సి హెచ్.వి వి.యస్.ఆర్. ఆంజనేయులు, అబ్దుల్ రహమాన్, డి. రామాసాహెబ్, బి. గురువులు, ఆర్. వెంకటేశ్వర్లు, యస్. కామేశ్వరరావు శిబిరాన్ని నిర్వహించారు. గాంధీమెమోరియల్ స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు సర్వశ్రీ చెక్కా వీర్రాజు, క్షీరసాగరం, లక్ష్మణరావు శిబిర నిర్వహణకు పూర్తి సహకారం అందించారు. వారందరికి సమితిశాఖ తన కృతజ్ఞతల్ని తెల్పుతున్నది.

13-8-80 న సమితిశాఖ కార్యవర్గ విస్తృత సమావేశం శ్రీ ఆంజనేయులుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ అబ్దుల్‌రహమాన్ ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదిక చర్చానంతరం ఆమోదింపబడింది. జిల్లాశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ చిట్టెయ్య సమావేశానికి హాజరై సందేశమిచ్చారు. సమితిశాఖ కార్యాలయం శ్రీ జి. చిట్టెయ్యగారిచే చేదువాడలో ప్రారంభింపబడింది.

ప్రకాశం జిల్లా శాఖ పునర్నిర్మాణం

జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డి రాష్ట్ర సంఘాధ్యక్షులుగా ఎన్నికగుటచే 12-10-80న జరిగిన విస్తృత కార్యవర్గ సమావేశంలో జిల్లాశాఖ పునర్నిర్మింపబడింది. శ్రీ డి. రామిరెడ్డిగారి పర్యవేక్షణలో అధ్యక్షులుగా శ్రీ కె. బాలకోటయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ టి. బాలకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా సర్వశ్రీ పి. బుగ్గారెడ్డి, ఎన్. శాంసన్, పి. సుబ్బయ్య, యం. వి. సుబ్బారెడ్డి, ఎల్. రాధాకృష్ణమూర్తి, కార్యదర్శులుగా సర్వశ్రీ కె. సి. హెచ్. కోటయ్య, డి సుబ్బారావు, షేక్ మస్తాన్, డి. లక్ష్మిరెడ్డి, వి. సుధాకరరావు, మరి 28 మంది కార్యవర్గసభ్యులు, మహిళా స్థానానికి శ్రీమతి జి. దీనమ్మ ఎన్నికయ్యారు.

గన్నవరం బి. డి. ఓ. అనుచిత ప్రవర్తన

గన్నవరం బి. డి. ఓ. సమస్యా పరిష్కారానికి వ్రాతపూర్వకంగా నిరాకరించిన పరిస్థితిలో జిల్లాశాఖ పక్షాన ఆ వైఖరిని నిరసిస్తూ లెటర్ పెట్టినందుకు, కండెక్టర్సులకు 11 నెలల బకాయి జీతాలివ్వాలని పలుమార్లు రిప్రజెంట్ చేసినందుకు, సంఘాలప్రభావం తగ్గించాలనే దురుద్దేశంతో యు.టి.యఫ్. కృష్ణాజిల్లాశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ యం. ఏసురత్నంపై కక్షవహించి 30-9-80న సదరు బి.డి.ఓ. సమితి ఆఫీసులో ఆయన్ని నానా దుర్భాషలాడి అవమానపరచటం జరిగింది.

సదరు చర్య నిరంకుశమైనదనీ, దానిపై తగు విచారణ జరిపి న్యాయంకలుగజేయాలని జిల్లాకలెక్టరుగారిని కోరుతూ 12-10-80న విజయవాడలో శ్రీ ఎన్. రామకోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశ

మైన జిల్లాశాఖ విస్తృత కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.

నెలలతరబడి జీతాలు లేక చావుబ్రతుకులమధ్య కొట్టుమిట్టాడుతున్న గన్నవరంసమితి కంటెక్ట్స్ కు జీతాలు బట్వాడాచేయుటకు వీలుగా కంటింజెంటు గ్రాంటు విడుదల చేయాలని, పరిషత్ టీచర్ల నూతనవేతనాలు, ఎరియర్లు వెంటనేఇవ్వాలని, ఫేప్టో కార్యక్రమాల్ని జయప్రదం చేయాలని సమావేశం తీర్మానాలు చేసింది.

కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యాయుల బదిలీల సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల సంయుక్త మెమొరాండం

15-10-80న జిల్లాకు చెందిన యు టి.యఫ్, ఎ.పి టి.యు, ఎ పి.యన్.టి.యు, ఎ.పి.టి.యఫ్, ఆర్ జె యం. శాఖల సభ్యులు రాయబారవర్గంగా కలిసి పరిషత్ సెక్రటరీగార్కి బదిలీల విషయమై మెమొరాండం ఇచ్చారు. దానిలో వివిధ క్యాడర్లకు చెందిన 22 సమస్యలున్నాయి. చర్చానంతరం వాటిని సత్వరం పరిష్కరించగలమని అధికారులు హామీ ఇచ్చారు. రాయబారవర్గంలో యు.టి.ఎఫ్ పక్షాన శ్రీ కె. నారాయణరావు, శ్రీ యం. ఏసురత్నంగార్లు పాల్గొన్నారు. తర్వాత వారిరువురు డి.ఇ ఓ.ను, యల్ యఫ్ ఎకౌంట్స్ ఇన్స్పెక్టర్‌గారిని కలిసి గన్నవరం కంటెక్ట్స్ జీతాల గ్రాంటు విషయమూ, విసన్నపేట సమితి టీచర్ల నూతన వేతనాల ఎరియర్ల విషయమూ రిప్రజెంట్ చేశారు. సరియైన 'నోడ్యూస్' సర్టిఫికెట్ బి.డి ఓ. నుండి రాగానే జీతాలు విడుదల చేస్తామని శ్రీ డి.ఇ ఓ. చెప్పేరు. ఈ నెలలోనే విసన్నపేట సమితి ఎరియర్ల గ్రాంటు విడుదల చేయగలమని యల్.యఫ్. వారు అన్నారు.

ప్రకాశం జిల్లా పరిషత్ సమన్వయ సంఘ సమావేశము: ది. 13-10-80 జిల్లా కలెక్టరు శ్రీ సి. సుబ్బారాయుడుగారి అధ్యక్షతన జరిగినది. మన సంఘపక్షాన శ్రీయుతులు డి. రామిరెడ్డి, కె. బాలకోటయ్య, టి బాలకృష్ణమూర్తి, కె.పి.హెచ్. కోటయ్య గారలు పాల్గొనిరి. మన సంఘపక్షాన పెట్టిన అన్ని ప్రతిపాదనలు అంగీకరించబడినవి కొన్నిముఖ్యనిర్ణయాలు గైకొనబడినవి.(1)ప్రతి ప్రాధమిక పాఠశాలకు స్వీపరును నియమించాలని, వారి జీతం రు. 30/ ఉండాలని (2) ప్రతి ఉన్నత పాఠశాలకు వాచ్‌మన్‌ను నియమించాలని (3) నాన్‌టీచింగు సిబ్బంది పోస్టులు, కంటి జెంటు పోస్టులు అవసర ప్రాతిపదికగా సర్దుబాటుచేయాలని (4) అర్థికముగ నష్టముతో నడచుచున్న నాగచర్ల, కాకర్ల, యాచవరం ఉన్నత పాఠశాలల అభివృద్ధికి ఆ గ్రామాలలో హాస్టళ్ళు పెట్టాలని (5) వివాహ అప్పులకు రు. 50 వేలు కేటాయించాలని (6) నవంబరులో డి.యస్.సి. జరుపాలని (7) రెండవగ్రేడు భాషా పండితులకు ట్రైనింగుతో నిమిత్తం లేకుండా రెగ్యులరైజేషన్ చేయుటకు ప్రయత్నించాలని (8) 1979 తుపాను టి ఎ. బిల్లులు చెల్లించాలని మొదలగు అనేక నిర్ణయములు చేయబడినవి.

కొండపి సమితి సమన్వయ సమావేశం: కొండపి సమితి సమన్వయ సమావేశము తే.14-10-80 జరిగింది. మనసంఘ పక్షాన శ్రీయుతులు పి సుబ్బయ్య, బి వి.సుబ్బయ్య బి.వెంకటేశ్వర్లు, జి. వెంకటేశ్వర్లు పాల్గొనిరి. అన్ని ఉపాధ్యాయ సంఘాల సమిష్టి మెమోరాండమీయగ బి.డి.ఓ.గారు వాటన్నింటిని అమలుజరుపుటకు అంగీకరించిరి.

గుంటూరు జిల్లాశాఖచే నవంబరు 27 న ప్రత్యక్ష చర్య

గుంటూరుజిల్లా కార్యాలయంలో శ్రీ యం. రాయన్న అధ్యక్షతన 13-10-1980న కార్యవర్గ విస్తృత సమావేశం జరిగింది జిల్లాలో అన్ని సమితులనుండి దాదాపు 50 మంది కార్యకర్తలు దానికి హాజరయ్యారు. శ్రీ ఎ. వెంకటస్వామి (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) శ్రీ యం. వెంకటరత్నం (ఎడిటర్) సమావేశానికి హాజరై రాష్ట్రవ్యాప్త కార్యక్రమాల్ని, ఫేప్టో ఆధ్వర్యాన సాగుతున్న పోరాటాన్ని, వివిధ క్యాంపెయిన్లను విజయవంతం చేయాల్సిన అవసరాన్ని వివరించి సందేశాలనిచ్చారు.

శ్రీ టి. అంజిరెడ్డి (ప్రధాన కార్యదర్శి) కృషి రిపోర్టు సమర్పిస్తూ వివిధ సమితుల్లో, జిల్లా ఆఫీసుల్లో సమస్యా పరిష్కారానికి పోరాటాల్ని ఉధృతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. పిదప చర్చల్లో 17 మంది దాకా పాల్గొని పోరాట సంసిద్ధతను తెలియజేశారు. శ్రీ వి. విశ్వనాధం (కార్యదర్శి) ప్రవేశపెట్టిన వివిధ తీర్మానాలు చర్చానంతరం ఆమోదింపబడ్డాయి జడ్.పి. ఆఫీసు వివిధ సమితులలో పెండింగ్ సమస్యలు పెరిగిపోతున్నాయని, ఉత్తత్తి మాటలతో కన్నీళ్ళు తుడవటం మామూలయిందని, లంచగొండితనం విశృంఖలంగా కొనసాగుతున్నదని, పదేళ్ళ పి.యఫ్. స్లిప్పులు ఇవ్వాల్సి ఉన్నదని, తెలంగాణా టీచర్ల రెగ్యులరైజేషన్ వాయిదా వేస్తున్నారని, పేఫిక్సేషన్లు కావి వారున్నారని, అక్రమ బదిలీలు జరిగాయని వీటన్నిటిని పంష్కరింపజేయాలంటే ప్రత్యక్ష చర్యకు ఉపాధ్యాయ వర్గాన్ని సంసిద్ధం చేయటంతప్ప మరోమార్గం లేదని సభ్యులు తమ అభిప్రాయాల్ని తెల్పారు.

కార్యవర్గ నిర్ణయం ప్రకారం 15-10-80న జిల్లా కలెక్టరు జడ్.పి. అధికారులకు డి.ఇ ఓ గార్కి ప్రత్యక్షచర్య నోటీసు అందజేయటం జరిగింది. ఆ నోటీసులో నవంబరు మొదటివారం లోపల సమస్యల్ని పరిష్కరించాలని. లేనిచో మూడవ వారంలో ప్రత్యక్ష చర్య జరుపగలమని పేర్కొన్నారు. 2-11-80న సబ్‌కమిటీ సమావేశమై నవంబరు 27న జడ్.పి. ఆఫీసుముందు ధర్నా నిర్వహించాలని నిర్ణయించింది.

తూ. గో. జిల్లాశాఖచే ధర్నా నోటీసులు

నూతన వేతనాల ఫిక్సేషన్ సీనియారిటీ లిస్టులు సెలక్షన్ గ్రేడ్ పోస్టులు, సర్వీస్ రెగ్యులరైజేషన్, సి. డి బకాయీలు, అరియర్ బిల్సు పి. యఫ్. అకౌంట్సులో అవకతవకలు, అవినీతి, మొదలగు జడ్ పి.కి చెందిన 24 జనరల్ సమస్యలు, 27 వ్యక్తిగత సమస్యలు నవంబరు 23లోగా పరిష్కరించాలనీ, లేనిచో 24నుండి జడ్.పి. కార్యాలయం ముందు ధర్నా చేయగలమనీ, జిల్లా కలెక్టర్ గార్కి నోటీసు యిచ్చారు. అలాగే జిల్లా ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ ఆఫీసరుగారిచే 1977 జులైలో వివిధ ఏజన్సీ సమితుల్లో నియమింపబడి పని చేస్తున్న ఉపాధ్యాయులు నూతన వేతనాలు లేక, ఇంక్రిమెంటు లేక నేటికీ కేవలం రు. 250ల వేతనంతో పని చేస్తున్నారని వారి సమస్య 6-11-80లోగా పరిష్కరించాలనీ, లేనిచో 17-11-80న జిల్లా ఇన్ ఛార్జి బెటాలియన్ డెవలప్‌మెంటు ఏజన్సీ ప్రాజెక్టు ఆఫీసరు, రంపచోడవరం ఆఫీసుముందు ప్రత్యక్షచర్య కొనసాగించగలమని నోటీసు యిచ్చారు.

ఫేప్టో, ఫ్యాక్టాల అధ్వర్యాన ధర్నా పోరాటాలు

ఖమ్మం : 25-9-80 న జిల్లా కలెక్టర్ ఆఫీసుముందు వివిధ మేనేజిమెంట్ల ఉపాధ్యాయులు, కాలేజీ టీచర్లు దాదాపు వందమంది ధర్నా చేశారు. వారిలో 20 మంది మహిళా ఉపాధ్యాయినులున్నారు. అగ్రిమెంటుతో నిమిత్తం లేకుండా ఎయిడెడ్ టీచర్స్‌కు డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని, కాలేజీ టీచర్లకు యు జి. సి. స్కేళ్ళతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే డి. ఎ. ను అమలు జేయాలని ఆందోళనకారులు నినాదాలిచ్చారు. ధర్నా శిబిరంలో జరిగిన సమావేశానికి శ్రీ సీతారాం రెడ్డి (తెలంగాణా కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు) అధ్యక్షత వహించారు. ఫేప్టో కన్వీనర్ శ్రీ పి. బలరామయ్య, టి. సూర్యనారాయణ, యు.టి యఫ్ పక్షాన జి. లక్ష్మయ్య, వి. మల్లిఖార్జునరావు ఇతర సంఘాలకు చెందిన మురళీమోహన్, వి రామమూర్తి మాట్లాడేరు. సమావేశానంతరం సదరు తీర్మానాన్ని కలెక్టర్ గారికి అందజేశారు.

నెల్లూరు : ఫేప్టో, ఫ్యాక్టాల పిలుపు సమసరించి డి.యి ఓ. ఆఫీసు ముందు యు టి.యఫ్ అధ్వర్యాన 300 మందితో ధర్నా జరిగింది. ధర్నాలో 100 మందికిపైగా ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. సమావేశానికి యు టి యఫ్. రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. తిరుపాలు అధ్యక్షత వహించారు. శ్రీ యం. పట్టాభి రామిరెడ్డి (వి.ఆర్. కళాశాలం అధ్యాపకులు). శ్రీ కొండాచారి, శ్రీ సి. హెచ్. లక్ష్మీనారాయణ (జిల్లా యు.టి యఫ్ అధ్యక్ష, కార్యదర్శులు) అక్టా కార్యదర్శి శ్రీ టి. సుబ్బారెడ్డి, యు. టి. యఫ్. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ వి బాలసుబ్రహ్మణ్యం సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యక్ష చర్యకు సిద్ధపడవలసిందిగా ఉద్బోధించారు. సిదవ జిల్లా యు.టి.యఫ్. కార్యదర్శి శ్రీ కె సుందరరామయ్యగారు ప్రవేశ పెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. కుటుంబ సంక్షేమ పథకాన్ని ఎయిడెడ్ బోధనేతర సిబ్బందికి, కళాశాలల అధ్యాపకవర్గానికి విస్తరింపజేయాలనికూడా సమావేశం తీర్మానించింది.

